Published from Eluru

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



పట్టు చీరల అలంకరణలో శ్రీ మిట్ట గంగమ్మతల్లి..!

లోపలి పేజీలో

ఏలూరు ELURU | సంపుటి:01 | సంచిక:143 | బుధవారం | మే 28, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-

Vol.No.01 | Issue No.143 | Wednesday | 28 May 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# తెలుగుదేశంలో కార్యకర్తే అధినేత






-పార్టీకి ప్రాణం, ఆయుధం కూడా కార్యకర్తలే
-కార్యకర్తల త్యాగాలు వృథా కానివ్వం, అండగా ఉంటాం
-అభివృద్ధి, సంక్షేమం, సంస్కరణలు, సుపరిపాలనకు టీడీపీనే ట్రెండ్ సెట్టర్
-'స్టేట్ ఫస్ట్' మన సంకల్పం- 'పాజిటివ్ పాలిటిక్స్' మన విధానం
-బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం అందించిన ఏకైక పార్టీ టీడీపీనే
-45 రోజుల్లోనే కోటి సభ్యత్వాలు నమోదు చేసి రికార్డ్ సృష్టించాం
-1982 నుంచి నిన్నటి విధ్వంస పాలన వరకు మనది రాజీలేని పోరాటం
-కడప మహానాడు తొలిరోజు ప్రసంగంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు
-వచ్చే ఎన్నికల్లో కడపలో 10కి 10 అసెంబ్లీ స్థానాలు గెలుద్దామని పిలుపు

ఎటు చూసినా పసుపు జెండాలు పచ్చని తోరణాలు. అడుగడుగునా పండగ వాతావరణం. టీడీపీ నేతలు, శ్రేణులు పెద్ద పండగగా భావించే మహానాడు కడప గడపలో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. 2024 ఎన్నికల్లో పార్టీ ఘన విజయం తర్వాత జరుగుతున్న తొలి మహానాడును మూడు రోజులపాటు నభూతో అన్న రీతిలో నిర్వహిస్తున్నారు. ఈ మూడు రోజుల పండగలో ఆరు అంశాలపై చర్చలు, తీర్మానాలు చేయనున్నారు. ఇందులో పాలుపంచుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. మహానాడు నిర్వహణకు కడప శివారు చెర్లోపల్లిలో భారీ ఏర్పాట్లు చేశారు. మొదటి రెండు రోజులూ ప్రతినిధుల సభ, చివరి రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు పార్టీ ప్రస్థానం, సాధించిన విజయాలు ప్రతిబింబించేలా ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేశారు. 15 పడకలతో పెట్టిన మెడికల్ క్యాంప్‌లో ఐసీయూ సహా అత్యవసరమైన అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి.

ప్రజాభూమిప్రతినిధి,కడప:
కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అసలు సిసలైన అధినేతలని, పార్టీకి ప్రాణం-ఆయుధం కూడా కార్యకర్తలేనని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విధ్వంస పాలకులను ఎదురొడ్డి పోరాడిన కార్యకర్తల త్యాగాలు వృథా కానివ్వమని, వారికి అండగా ఉండి సంక్షేమం అందిస్తామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, సంస్కరణలు, సుపరిపాలనకు టీడీపీనే ట్రెండ్ సెట్టర్ అని, రాష్ట్రం ఫస్ట్ మన సంకల్పమని, పాజిటివ్ పాలిటిక్స్ మన విధానమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఒక ప్రాంతీయ పార్టీగా 45 రోజుల్లోనే కోటి సభ్యత్వాలు నమోదు చేసి రికార్డ్ సృష్టించిన ఏకైక పార్టీ తెలుగుదేశమని అన్నారు. 1982లో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం మొదలు... నిన్నటి విధ్వంస పాలన వరకూ రాజీలేని పోరాటంచేశామన్నారు. మంగళవారం కడపలో జరిగిన మహానాడు తొలిరోజు సమావేశంలో ప్రారంభోపన్యాసాన్ని జై తెలుగుదేశం, జోహార్ ఎన్టీఆర్ నినాదాలతోముఖ్యమంత్రి చంద్రబాబు మొదలుపెట్టారు. అంతకుముందు, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి, జ్యోతిని వెలిగించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ క్యాడర్‌ను ఉద్దేశించి ఉద్వేగంగా ప్రసంగించారు. ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోతుందిప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా మహానాడు అంటే అదే జోరు. అదే హోరు. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే నా మనసు ఉప్పొంగుతోంది.

మిగతా 2లో

## ఉగ్రవాదం పాక్ యుద్ధ వ్యూహం : ప్రధాని మోదీ



గుజరాత్ :పాకిస్థాన్ ఆచరిస్తున్న ఉగ్రవాదం ఉద్దేశపూర్వక యుద్ధ వ్యూహమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారత్ ఆ వ్యూహాన్ని తిప్పికొట్టడానికి గట్టిగా బదులిస్తుందని స్పష్టం చేసారు. ఆపరేషన్ సిందూర్‌లో హతమైన ముష్కరుల అంత్యక్రియలను పాక్ ప్రభుత్వం అధికార లాంఛనాలతో నిర్వహించిందని మోదీ దుయ్యబట్టారు. ఉగ్రవాదుల శవపేటికలపై పాక్ జాతీయజెండా కప్పటంతో పాటు సైన్యం సెల్యూట్ చేసినట్లు తెలిపారు. అందువల్ల పాక్ భూభాగం నుంచి జరుగుతున్న ఉగ్రవాదుల దాడులు పక్కా పథకం ప్రకారం వ్యూహాత్మకంగా చేస్తున్న యుద్ధమని ప్రధాని మోదీ ఆరోపిం చారు. గుజరాత్ పర్యటనలో భాగంగా గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఈ మేరకు మాట్లాడారు.' ఉగ్రవాదాన్ని ఇప్పటివరకు పరోక్షయుద్ధం అనేవారం. మే 6తర్వాత నాటి దృశ్యాలు చూసిన తర్వాత దీన్ని పరోక్షయుద్ధం కాదని అర్థమైంది. అందుకు కారణం ఉంది. ఉగ్రవాదుల 9 స్థావరాలను గుర్తించి కేవలం 22 నిమిషాల్లో ధ్వంసం చేయటం జరిగింది. ఈ సారి కెమెరాలు కూడా ఏర్పాటు చేయటం జరిగింది. ఎందుకంటే మనవారే ఎవరైన సాక్ష్యం అడిగితే ఇవ్వ టానికి. ఇప్పుడు మనం సాక్ష్యాలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా అక్కడివారే ఇస్తున్నారు' అని ప్రధాని మోదీ అన్నారు.1947లో జరిగిన దేశ విభజన గురించి ప్రధాని మోదీ మాట్లాడారు. '1947లో భారత్‌ను మూడు ముక్కలుగా చేశారు. అదే రోజు రాత్రి కశ్మీర్‌పై మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. ఉగ్రవాదుల సాయంతోనే కశ్మీర్‌లోని కొంత భాగాన్ని పాకిస్థాన్ స్వాధీనం చేసుకుంది. సర్దార్ పటేల్ సలహాలను అంగీకరించి, ఆ రోజే ఉగ్రవాదలను చంపిఉంటే భారత్‌లో గత 75 సంవత్సరాలుగా కొన సా గుతున్న ఉగ్రవాద కార్య కలాపాలు ఉండేవి కాదు. శరీర ఆరోగ్యం ఎంత బాగున్నా ఒక ము ళ్లు గుచ్చుకుంటే చాలు ఎప్పుడూ నొప్పి కలుగుతూనే ఉంటుంది. మేం ఆ ముళ్లను తొలగించాలని నిర్ణయించుకున్నాం' అని ప్రధాని మోదీ తెలిపారు.

మిగతా 2లో

## తల్లిని అవమానించారు.. అర్థమైందా రాజా!



ప్రజాభూమిప్రతినిధి,కడప:
కడప వేదికగా జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో అసెంబ్లీ సాక్షిగా తల్లులను అవమానించారని నారా లోకేష్ ఆరోపించారు. తల్లులను అవమానించారని.. తల్లిని, చెల్లిని మెడబట్టి బయటకు గెంటేశారంటూ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఉద్దేశించి ఘాటు విమర్శలు చేశారు. తల్లులను అవమానించిన వాళ్ల పరిస్థితి ఏమైందో అర్థమైందా రాజా అంటూ నారా లోకేష్ సెటైర్లు వేశారు.మరోవైపు వైసీపీ ప్రభుత్వ హయాంలో 2021లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమ ణి నారా భువనేశ్వరిపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ పెను దుమారం రేగిన సంగతి తెలిసిందే.

మిగతా 2లో

## రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ పోరాటం : రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ:బీజేపీ సర్కార్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పిం చారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన అర్హులైన అభ్యర్థులను విద్య, రాజకీయాల నుంచి దూరంగా ఉంచడానికే ఉద్దేశపూర్వకంగా అనర్హులుగా (నాట్ ఫౌండ్ సూటబుల్) ప్రకటిస్తున్నారని ఆరోపించారు. అర్హత కలిగిన అభ్యర్థులను అనర్హులు అని తిరస్కరించే పద్ధతి మనువాదం తాలుక కొత్త రూపమని విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో ట్వీట్ పోస్ట్ చేశారు.రిజర్వేషన్లు పొందడం అనేది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల హక్కు అని రాహుల్ పేర్కొన్నారు. "నేను డీయూఎస్ యూ విద్యార్థులతో మాట్లాడాను. ఇప్పుడు మనమందరం కలిసి బీజేపీ, ఆర్ఎస్ఎస్ రిజర్వేషన్ వ్యతిరేక చర్యలకు రాజ్యాంగ శక్తితో సమాధానం ఇద్దాం. హిందూత్వ ప్రాజెక్ట్ పునాదులు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల చరిత్రను తుడిచివేయడమే. 90 శాతం చరిత్ర మన పుస్తకాలలో ఎందుకు లేదు? మన బుక్స్ లో 10 శాతం చరిత్ర మాత్రమే ఎందుకు ఉంది?. ఉదాహరణకు మన హిస్టరీ బుక్స్ లో 3,000ఏళ్లుగా దళితులను అంటరానివారిగా చూశారని, వారిని గౌరవించలేదని, మన సమాజంలో వారికి స్థానం ఇవ్వలేదని ఎందుకు లేదు?." అని రాహుల్ ప్రశ్నించారు.



## మహానాడు ఒక చారిత్రక రాజకీయ వేడుక

### టీడీపీ మహానాడుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులకు ప్రత్యేక అభినందనలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
తెలుగుదేశం పార్టీ ఏటా నిర్వహించే మహానాడు చారిత్రక రాజకీయ వేడుక అని, అలాంటి పండుగ వాతావరణంలో నేడు (మంగళవారం) కడపలో ప్రారంభమైన మహానాడుకు తన తరఫున, జనసేన పార్టీ తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నానని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌లకు పవన్ కల్యాణ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో పార్టీకి సేవలందిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, బక్కని నరసింహులుకు కూడా ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.మహానాడు... ఈ పదం విన్నా, చదివినా వెంటనే గుర్తుకు వచ్చేది 'తెలుగు దేశం' పార్టీనే. అంతలా తెలుగువారి గుండెల్లో స్థిరపడిపోయింది ఏటా జరిగే మహానాడు వేడుక. ప్రజాసేవ, ప్రజా ప్రయోజనమే పరమావధిగా జరుగుతున్న ఈ మూడు రోజుల వేడుకలో చర్చించనున్న ఆరు అంశాలు ప్రశంసనీయంగా ఉన్నాయి. కార్యకర్తే అధినేత, యువ గళం, స్త్రీ శక్తి, సామాజిక న్యాయం, పేదల ప్రగతి, అన్నదాతకు అండ వంటి అంశాలపై ఈ మహానాడులో చర్చించి అందుకు తగిన విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయించడం అభినందనీయం. పసుపు వర్ణంతో ముస్తాబైన మహానాడు ప్రాంగణం శోభాయమానంగా కనువిందు చేస్తోంది. ఈ వేడుక విజయవంతంగా జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను... అంటూ పవన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రజాభూమి

## ఉగ్రవాదం పాక్ యుద్ధ వ్యూహం : ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

అంతకుముందు ప్రధాని నరేంద్రమోదీ గాంధీనగర్‌లో భారీ రోడ్‌షో నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావటంతో ప్రధానిని అభినందించేందుకు ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. రాజ్‌భవన్ నుంచి ప్రారంభమైన రోడ్‌షో మహాత్మామందిర్ వరకు సాగింది. రోడ్డు పొడవునా వేలాదిగా బారులుతీరున ప్రజలు త్రివర్ణ పతకాలతో ప్రధానికి స్వాగతం పలికారు. రెండ్రోజుల గుజరాత్ పర్యటనలో భాగంగా గాంధీనగర్‌లో చేపట్టిన రోడ్‌షో నాల్గోది.

వడోదర, భుజ్, అహ్మదాబాద్‌లో ప్రధాని రోడ్‌షో నిర్వహించారు. గతనెల 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ సక్సెస్ తర్వాత తొలిసారి సొంతరాష్ట్రానికి వెళ్లిన ప్రధాని మోదీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

# సంపాదకీయం

## పిల్లల్లోనూ డయాబెటిస్.. పేరెంట్స్ బీ అలర్ట్..





ప్రపంచవ్యాప్తంగా డయాబెటిస్ కేసుల సంఖ్య భారీగా పెరిగిపోతుంది. ఒకప్పుడు పెద్దలలో, వృద్ధులలో మాత్రమే మధుమేహం (డయాబెటిస్) వ్యాధి లక్షణాలు కనిపించేవి. ఇప్పుడు యువత, చిన్న పిల్లలను కూడా దీని ప్రభావితం కనిపిస్తోంది. ఈ విషయం తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తోంది. చాలా మంది తల్లిదండ్రులకు తమ పిల్లలకు ఈ సమస్య ఉందని తెలియదు. మరి పిల్లల్లో కనిపించే డయాబెటిస్ సమస్యను ఎలా గుర్తించాలి అనే విషయం తెలుసుకుందాం.ఇటీవల పిల్లల్లో డయాబెటిస్.. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ తీవ్రంగా పెరుగుతోంది. వంశపారంపర్యంగా వచ్చే జన్యువులు, జీవనశైలి దీనికి కారణం. అయితే, ఈ సమస్య తీవ్రం కాకుండా ఉండాలంటే.. ప్రారంభంలోనే దీన్ని గుర్తించాలి. అయితే పిల్లల్లో డయాబెటిస్ లక్షణాలు గుర్తించడం చాలా కష్టం. దీనివల్ల ఇతర సాధారణ వ్యాధులు బయట పడుతాయి. పిల్లల్లో ఈ వ్యాధి ఉన్నప్పటికీ, లక్షణాలు తెలియకపోతే వాటిని గుర్తించలేం. మరి పిల్లల్లో డయాబెటిస్ ఉందని గుర్తించగల కొన్ని ముఖ్య లక్షణాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

దాహం: సరిపడా నీళ్ళు తాగినా మీ పిల్లలకు నిరంతరం దాహం వేస్తూ ఉంటే అది మంచి లక్షణం కాదు, ఇది టైప్-2 డయాబెటిస్ లక్షణం కావచ్చు. అధిక రక్తంలోని గ్లూకోజ్ కణజాలాల నుండి రక్తాన్ని లాగుతుంది. ఇది శరీరంలో నీటి కొరతకు దారితీస్తుంది. దీనివల్ల దాహం కూడా కావచ్చు. అదనపు గ్లూకోజ్‌తో మూత్రపిండాలు నిండిపోయినప్పుడు, అది మూత్రం ద్వారా బయటకు వెళుతుంది. దీనివల్ల వారు దాహంతో పాటు నిరంతరం మూత్ర విసర్జన చేయాల్సి వస్తుంది.

బాగా తిన్నా బరువు తగ్గడం: మీ పిల్లలు బాగా తింటున్నా బరువు తగ్గుతుంటే అది కూడా డయాబెటిస్ లక్షణం కావచ్చు. సాధారణ, తీవ్రమైన ఆకలి ఉన్నప్పటికీ బరువు తగ్గడం కూడా పిల్లల్లో డయాబెటిస్ హెచ్చరిక కావచ్చు. టైప్ 1 డయాబెటిస్ ఉన్న పిల్లల్లో తగినంత ఇన్సులిన్ లేకపోవడం వల్ల శరీరం శక్తి కోసం గ్లూకోజ్‌ను ఉపయోగించుకోలేకపోతుంది, కాబట్టి ఇది శరీరంలోని అవసరమైన కొవ్వును తగ్గిస్తుంది. ఇది బరువు తగ్గడానికి దారితీస్తుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఇన్సులిన్ నిరోధకత కూడా ఇదే సమస్యను కలిగిస్తుంది. ముఖ్యంగా ఊబకాయం ఉన్న పిల్లల్లో.

నీరసం, అలసట: నీరసం, అలసట టైప్ 1 డయాబెటిస్ కి సంకేతం. శరీరంలో తగినంత ఇన్సులిన్ లేకపోతే గ్లూకోజ్ కణాలకు చేరదు, దీనివల్ల వాటికి శక్తి లేక ఆకలిగా అనిపిస్తుంది. అలసట కలుగుతుంది. ఇది బద్ధకం, చిరాకు కలిగించడమే కాకుండా ఒక విషయంపై దృష్టి పెట్టడంలో పిల్లలకు ఇబ్బంది కలిగిస్తుంది. కానీ తల్లిదండ్రులు దీన్ని నిద్ర లేమి లేదా చిన్నపిల్లల ప్రవర్తన అనుకుంటారు. కానీ షుగర్ లేకుండా ఎప్పుడూ ఇలా జరగదు, కాబట్టి స్పష్టమైన కారణం లేకుండా పిల్లలు అలసిపోయినట్లు, నీరసంగా కనిపిస్తే వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యం.

చర్మం నల్లబడటం: మెడ, చంకలు, తొడల వంటి చోట్ల చర్మం నల్లబడటం కూడా కీలకమైన లక్షణం. శరీరంలోని ఈ ప్రదేశాలలో కనిపించే అకాంతోసిస్ నిగ్రికన్స్ అనే చర్మం నల్లబడటం ఇన్సులిన్ నిరోధకతకు ముఖ్య సూచిక. ఇది టైప్ 2 డయాబెటిస్ కి సంబంధించినది. ప్రజలు ఈ లక్షణాన్ని శుభ్రత లేకపోవడం లేదా సరిగ్గా స్నానం చేయకపోవడం వల్ల అనుకుంటారు. కానీ అది కాదు, ఇలాంటి లక్షణాలు మీ పిల్లల్లో కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించండి.



# తెలుగుదేశంలో కార్యకర్తే అధినేత

మొదటిపేజీ తరువాయి

నాకు ప్రాణసమానమైన తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులందరికీ స్వాగతం. దేశంలో అనేక రాజకీయ పార్టీలు న్నాయి. మహానాడులా వేలాదిమంది ప్రతినిధులతో మంచిచె డులు, విధానాలు, ఆలోచనలు చర్చించుకునే ఏకైక పార్టీ మాత్రం తెలుగు దేశమే. రాయలసీమలో మహానాడు అంటే తిరుపతిగా ఉండేది. తొలిసారి దేవుని కడపలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక తొలి మహానాడు కడపలో ఏర్పాటు చేశాం. కడప గడ్డపై ఈ మహానాడు చూస్తుంటే ఎన్నికలు అయ్యి ఏడాదైనా కార్యకర్తల్లో ఆ కసి, ఉత్సాహం, ఉద్వేగం ఏమాత్రం తగ్గలేదు. ఉమ్మడి కడపలో 10 కి ఏడుస్థానాలు గెలిచి సత్తాచాటాం. ఈసారి మరింత కష్టపడితే 10కి 10 మనవే.ఇప్పటి వరకూ మనం 34 మహానాడులు జరుపు కున్నాం. ఈ మహానాడు సువర్ణాక్షరాలతో చరిత్ర సృష్టించబోతోంది. ఏపీ ఆర్థిక పరిస్థితికి దశ దిశ నిర్ధేశిస్తుంది. గతంలో మహానాడు అంటే ఎండలు మండేవి. ఈసారి చల్లటి వాతావరణంలో మహానాడు జరుగుతోంది.

### కార్యకర్తల పోరాట ఫలితమే ఈ అద్భుత విజయం

2024 ఎన్నికల్లో పార్టీ సాధించిన విజయం అసామాన్యం. 93 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో చరిత్ర సృష్టించామంటే అందుకు పసుపు సైనికుల పోరాటం, త్యాగాలే కారణం. జనసేన, బీజేపీతో కలిసి పోటీ చేయడం ఈ మహా విజయానికి దోహదం చేసింది. ఏమీ ఆశించ కుండా దశాబ్ధాలుగా గ్రామాల్లో జెండా మోస్తున్న కార్యకర్తల వల్లే ఇక్కడ ఉన్నాం. దీన్ని ప్రతి నేత కూడా గుర్తుంచుకోవాలి. 43 ఏళ్ల ప్రస్థానంలో దేశంలో ఏ పార్టీ ఎదుర్కోని సంక్షోభాలు ఎదుర్కొన్నాం. పార్టీ పని అయిపోయిందని మాట్లాడినవారి పనే అయిపోయింది కానీ టీడీపీ జెండా రెపరెపలాడుతూనే ఉంది. నాటి ఎన్టీఆర్ చైతన్య రథం, నేను చేసిన వస్తున్నా మీకోసం పాదయాత్ర, లోకేష్ యువగళం వరకూ కార్యకర్తల్లో అదే స్ఫూర్తి.

### గొంతు కోసినా జై తెలుగు దేశం అన్నారు

పాలన అంటే హత్యా రాజకీయాలు, కక్ష సాధింపులు, వేధింపులు, తప్పుడు కేసులుగా గత పాలకులు మార్చారు. విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. దీన్ని ప్రశ్నించిన టీడీపీ నేతలు, కార్యకర్తలను వెంటాడి వేటాడి ప్రాణాలు తీశారు. అక్రమ కేసులు పెట్టి వేధించారు. కానీ ఒక్క కార్యకర్త కూడా ఎత్తిన జెండా దించలేదు. ప్రశ్నించినవారి గొంతునొక్కేందుకు గొంతులు కోశారు. మన పసుపు సింహం చంద్రయ్య గొంతు కోస్తున్నా జై తెలుగుదేశం అని ప్రాణాలు వదిలాడు. ఎందరో కార్యకర్తలు ప్రాణత్యాగాలు చేశారు. వారి స్ఫూర్తి టీడీపీలో శాశ్వతంగా ఉంటుంది. ఎత్తిన జెండా దించని కార్యకర్తల త్యాగాల వల్లే కూటమి అధికారంలోకి వచ్చింది. మీ త్యాగాలకు మహానాడు వేదికగా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. మీ త్యాగాలు వృథా కానివ్వం. కార్యకర్తల కష్టాలను గుర్తిస్తాం. సంక్షేమం అందిస్తాం. వర్షాలు వస్తున్నా మహానాడు జయప్రదం చేయాలని వచ్చిన కార్యకర్తలను చూస్తుంటే ఆనందంగా ఉంది.

### పాలనలో టీడీపీ ట్రెండ్ సెట్టర్

దేశంలో అనేక పార్టీలు ఉన్నాయి. కానీ ప్రజల జీవితాలను ఇంతలా ప్రభావితం చేసిన పార్టీ మాత్రం టీడీపీనే. అటు తెలంగాణ నుంచి ఇటు ఉత్తరాంధ్ర వరకూ అభివృద్ధి అంటే టీడీపీ ఆవిర్భావం ముందు, తర్వాతగా చూడాలి. ఇది చరిత్ర చెప్పిన వాస్తవం. సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలకు టీడీపీనే ట్రెండ్ సెట్టర్. టీడీపీ పాలనే బ్రాండ్ అంబాసిడర్. పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు నుంచి ఆడబిడ్డల ఆస్తి హక్కు వరకూ, బాలికా విద్యకు ప్రోత్సాహం నుంచి ప్రత్యేక మహిళా వర్సిటీ వరకూ, లోటు కరెంటు నుంచి మిగులు విద్యుత్ వరకూ రూ. 2 కే కిలో బియ్యం నుంచి పక్కా ఇళ్ల వరకూ, రూ.30 పింఛను నుంచి రూ.4 వేల పింఛను వరకూ, వంట కష్టాలను దీపం పథకం తప్పించడం నుంచి డ్వాక్రా సంఘాల సాధికారత వరకూ నిరుద్యోగ పరిస్థితులను నుంచి ఐటీ ఉద్యోగాలతో విదేశాల్లో సత్తా చాటే వరకూ, సీమలో రైతుల సాగునీటి కోసం తల్లడిల్లే పరిస్థితి నుంచి డ్రిప్ సబ్సిడీలతో సిరులు పండించే వరకూ, బడుగు బలహీన వర్గాలకు అధికారం చూపిన తొలి పార్టీ టీడీపీ. అడిగే పరస్థితి నుంచి బీసీలు శాసించే పరిస్థితికి తెచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం. ఒక వర్గం, ఒక ప్రాంతం అని కాదు ఏ అంశమైనా పసుపు జెండా పుట్టకముందు పుట్టిన తర్వాత అని గీత గీసి చెప్పే పరిస్థితి. మనందరం టీడీపీ రాజకీయ పాఠశాలలో విద్యార్థులమే.

### నేను నిత్య విద్యార్థిని

నేను నిత్య విద్యార్థిగా ఉంటాను. ప్రతిరోజూ నేర్చుకుని ప్రజలకు ఉపయోగపడతాను. కార్యకర్తలే నాకు ఆయుధాలు. మీరు నేనూ కలిస్తే ఆకాశమే హద్దుగా పనిచేయొచ్చు. పాజిటివ్ పాలిటిక్స్ మన విధానం, రాష్ట్రం ఫస్ట్ అనేది మన సంకల్పం. ప్రతిపక్షంలో అవినీతిపై పోరాడాము. అధికారంలోకి రాగానే అవినీతి రహిత పాలన అందిస్తున్నాము. ప్రజల ఆస్తులు, ప్రజల హక్కులకు రక్షణ కల్పించాం. ఇకపైనా చేస్తాం. భావితరాల భవిష్యత్ కు అవసమైన పాలసీలు తెచ్చాం. పాజిటివ్ పాలటిక్స్ తో రాజకీయాల్లో విలువలు పెంచిన పార్టీ టీడీపీనే. నేడు తెలుగు రాష్ట్రాల్లో వివిధ పార్టీల్లో టీడీపీ యూనివర్సిటీలో చదివిన విద్యార్థులే ఉన్నారంటే అదీ మన సత్తా. మనది మోస్ట్ సక్సెస్ ఫుల్ మోడల్. ప్రజలిచ్చిన తీర్పును ప్రజా సంక్షేమం, రాష్ట్ర ప్రయోజనాలకే ఉపయోగించాం. సొంత అవసరాలకు వాడలేదు. వాడము. అదే టీడీపీ చిత్తశుద్ధి. మన పార్టీ విధానాలు, మన ఆలోచనలు దేశంలో ఇతర పార్టీలకు బ్లూ ప్రింట్ గా నిలిచాయి.

### సామాజిక న్యాయం టీడీపీతోనే సాధ్యం

రాజకీయాల్లో సామాజిక న్యాయం టీడీపీ తెచ్చిన అతిపెద్ద విప్లవం. అట్టడుగు వర్గాలకు రాజకీయ అవకాశాలు ఇచ్చాం. 40 ఏళ్లకు ముందే బీసీలను రాజకీయాల్లో భాగస్వాములు చేశాం. ఇదే టీడీపీని తిరుగులేని శక్తిగా మార్చింది. మన తర్వాత దేశంలో అన్ని పార్టీలు బీసీలను గుర్తించే పరిస్థితి వచ్చింది. సంస్థాగతంగా దేశంలో బలమైన పార్టీ టీడీపీ. ఒక ప్రాంతీయ పార్టీగా పుట్టి కోటి సభ్యత్వాతలను 45 రోజుల్లోనే పూర్తి చేసిన ఏకైక పార్టీ టీడీపీ.

### జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర

జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాల్లో టీడీపీ కీలకపాత్ర పోషించింది. వాట్ ఏపీ థింక్స్ టుడే... ఇండియా థింక్స్ టుమారో అనేది అనేక సార్లు నిరూపణ అయ్యింది. విద్యుత్ సంస్కరణలు, పీపీపీ విధానంలో మౌలిక సదుపాయాలు, ప్రజల వద్దకు పాలన, జవాబుదారీ వ్యవస్థ వంటివి దేశానికి పరిచయం చేశాం. ప్రస్తుత టెక్నాలజీ యుగంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పార్టీ విధానంలో నూతనత్వం తీసుకొద్దాం. కడప గడ్డపై జరుగుతున్న మహానాడులో అనేక నిర్ణయాలు చర్చించి భావితరాల భవిష్యత్‌కు కార్యక్రమ రూపకల్పన చేస్తాం. ఈ మహానాడు భవిష్యత్‌ను ఒక దశదిశా నిర్దేశించే విధంగా ఉండబోతోంది.

### అభివృద్ధికి కేరాఫ్ ఏపీ కాబోతోంది

స్వాతంత్రం వచ్చిన తర్వాత 78 ఏళ్లలో ఎంత అభివృద్ధి జరిగిందో రాబోయే 22 ఏళ్లలో అంతకుమించి రెట్టింపు అభివృద్ధి జరగబోతోంది. 2025 మహానాడు ఒక చరిత్ర తిరగరాయబోతోంది. మంత్రి లోకేష్ ఆరు శాసనాలతో ఒక బ్లూ ప్రింట్ విడుదల చేస్తారు. నేరస్థులు ఎక్కడున్నా వదిలిపెట్టే సమస్య లేదు. నదుల అనుసంధానం, పోలవరం పూర్తి చేసి జలహారతి ద్వారా ప్రతి ఎకరాకు నీరిచ్చి తెలుగు ప్రజల రుణం తీర్చేలా తీర్మానం చేస్తాం. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు నాంది పలుకుతాం. రోడ్లు, రైల్వే, పోర్టులు, ఎయిర్ పోర్టులు వంటివి చేసి ప్రపంచంలోనే లాజిస్టిక్ కాస్ట్ తగ్గేలా మన ఆలోచనలు ఉంటాయి. ఆ రోజు నేను హైటెక్ సిటీ నిర్మించి హైదరాబాద్ లో ఐటీ తెచ్చాను. ఈ మహానాడు ద్వారా క్వాంటమ్ వ్యాలీ, ఏఐకి ప్రాధాన్యత ఇచ్చి తెలుగుజాతిని ముందుకు నడిపిస్తాను. ప్రధాని నాయకత్వంలో వికసిత్ భారత్ తయారుచేస్తే మనం స్వర్ణాంధ్ర 2047 తెచ్చాం. 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ ధ్యేయంగా పెట్టుకుని ప్రతి ఒక్కరి ఆదాయం రూ. 55 లక్షలు ఉండేలా కార్యక్రమం రూపకల్పన చేశాం. ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెరగాలి. 2047 నాటికి జీరో పావర్టీ సాధించి దేశానికి ఒక దశదిశ నిర్దేశిస్తాం. ఆ తర్వాత పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గించే విధానానికి శ్రీకారం చుడతాం. అందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండటం మన విధానం. రాబోయే పదేళ్లలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితినే కాదు మనం అనుకున్న విధానాలు అమలు చేసి వ్యవస్థనుగాడిలో పెట్టే బాధ్యత నాది. ప్రపంచంలోనే తెలుగు జాతి నెంబర్ వన్ గా చేసే బాధ్యత మనందరిదీ.

### అవినీతిపై రాజీలేని పోరాటం

చరిత్ర ఒకసారి చూస్తే కొన్ని కీలక అంశాలపై అందరికీ అవగాహన ఉండాలి. రాజకీయ అవినీతిని ప్రజలు పట్టించుకోరనేది అపోహ మాత్రమే. అవినీతిపై టీడీపీ ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటుంది. నాలుగు దశాబ్ధాల ప్రయాణంలో అవినీతిపై రాజకీయ లేని పోరాటం చేసిన పార్టీ టీడీపీ. ఉమ్మడి రాష్ట్రంలో 1984లో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం నుంచి నిన్నటి విధ్వంస పాలన వరకూ రాజీలేని పోరాటం చేసింది టీడీపీ. ఉమ్మడి రాష్ట్రంలో రాజా ఆఫ్ కరెప్షన్ అనే పేరుతో లక్షల కోట్ల అవినీతిపై టీడీపీ చేసిన పోరాటం నిజమని సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలు తేల్చాయి. అదే మన విశ్వసనీయత. వాస్తవాలతో అవినీతిపై పోరాడిన పార్టీ టీడీపీ. హైదరాబాద్ లో ఔటర్ రింగ్ రోడ్డు, వ్యాన్ పిక్, హిందూ, లేపాక్షి భూములపై పోరాడాం. ఓబుళాపురం అక్రమ మైనింగ్ పై మనం చేసిన ఉద్యమం నాడు దేశంలోనే ఒక సంచలనం. ఓబుళాపురం అక్రమాలు నిజమని పదేళ్ల తర్వాత కోర్టులు గుర్తించి శిక్షలు వేశాయి. మన ప్రతి పోరాట ఫలితం నేడు కళ్లముందు కనపడుతోంది.

### విధ్వంస పాలకులను ప్రజలు తరిమికొట్టారు

గతంలో ప్రభుత్వాలు చేసిన అవినీతి ఒక ఎత్తయితే వైసీపీ చేసిన అవినీతి ఒక ఎత్తు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విధ్వంస పాలకుల స్కాములు లెక్కబెడుతున్నాం. విచారణకు ఆదేశాలిచ్చాం. ఎవరు అవినీతి చేసినా కక్కించే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటుంది. ఎన్నికల్లో మనల్ని గెలిపించి అవినీతి పాలకులను ప్రజలు తరిమేశారు. అక్రమార్కులను శిక్షించే బాధ్యత మనకిచ్చారు. ప్రజా సంపద దోచిన వారిని, గాడి తప్పిన నేతలను, అధికారులను ఉపేక్షించం. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు. మనం అధికారంలోకి వచ్చి ఏడాదయింది. ఏడాది క్రితం రాష్ట్రమంతటా సంక్షోభం. ప్రజలిచ్చిన అవకాశాన్ని బాధ్యతగా స్వీకరించాం. కేంద్ర సహకారంతో ఒక్కో ఇటుక పేర్చుతున్నాం. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. 2024లో వైసీపీని ను చిత్తుచిత్తుగా ఓడించాక ఏపీ ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. ప్రజల్లో అశాంతి పోయింది. ఎవరు ఏం చేస్తారో అనే అలజడి పోయింది. చీకటి తొలగి, భవిష్యత్ పై ఆశలు పెరిగాయి. ఓట్లేసి గెలిపించిన ప్రజల జీవితాలు బాగుచేస్తాం.

### ప్రతి ఒక్కరికీ సంక్షేమం

రోడ్లు, మౌలిక సదుపాయాలు, వ్యాపారాలు, పెట్టుబడులు, ఉపాధి, ఉద్యోగాలు, నోటిఫికేషన్లతో అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. 64 లక్షల మందికి రూ.4 వేలు, రూ.6 వేలు, రూ. 10 వేలు, రూ. 15 వేలు పింఛను ఇచ్చే ఏకైక రాష్ట్రం దేశంలో ఏపీనే. ఏటా రూ.33 వేల కోట్లు నేరుగా పేదల సేవలో మొదటి తారీఖున పేదలకు అదిస్తున్నాం. అన్నా క్యాంటీన్లతో పేదల ఆకలి తీరుస్తున్నాం. దీపం పథకంతో కోటి మందికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తాం.ఉచిత ఇసుక, మత్సకారుల సేవలో ఆర్థిక సాయం, అర్చకులు, ఇమామ్‌లు, పాస్టర్లకు గౌరవ వేతనాలు పెంచాం. డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. స్కూళ్లు తెరిచేలోగా తల్లికి వందనం అందిస్తాం. సీమను హార్టికల్చర్ హబ్‌గా తయారుచేయడం, ఏపీలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సాహించడం చేస్తున్నాం. మిరప రైతులకు ఇబ్బంది వస్తే కేంద్రంతో మాట్లాడాం. కోకో రైతులకు ఇబ్బంది వస్తే సబ్సిడీ ఇచ్చాం. సీమలో మామిడి రైతులకు ఇబ్బంది వస్తే ఆదుకుంటున్నాం. పొగాకు రైతులను ఆదుకున్నాం.. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తాం. రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. పారిశ్రామిక వేత్తలతో నమ్మకం కల్పించి పెట్టుబడులు తెస్తున్నాం. 11 నెలల్లో 6 స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డులు పెట్టి 76 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపాం. దీనివల్ల రూ.4 లక్షల 96 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చాము. 4 లక్షల 57 వేల మందికి ఉద్యోగాలు వస్తున్నాయి. రూ.10 లక్షల కోట్ల అప్పులు వారసత్వంగా వచ్చాయి. రూ.లక్షా 20 వేల కోట్ల బిల్లుల పెండింగ్ ఉన్నాయి. టీడీపీ మీద కక్ష గట్టి నీరు చెట్టు, నరేగా వంటి పనులకు బిల్లులు ఇవ్వలేదు. ఐటీ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో వాట్సాప్ గవర్నెన్స్ ,మన మిత్ర తెచ్చాం. ఇదో గేమ్ ఛేంజర్.

### పెద్ద నోట్లు రద్దు చేయాలి

నేను డిజిటల్ కరెన్సీ పెట్టమని ప్రధానికి రిపోర్ట్ ఇచ్చాను. దీని వల్ల అక్రమార్కులను తేలిగ్గా పట్టుకోవచ్చని చెప్పాను. ప్రజాసేవే పరమావధిగా పనిచేయాలి. పెద్ద నోట్లు రద్దు చేస్తేనే దేశంలో అవినీతి పోతుంది.పార్టీకి డొనేషన్ ఇవ్వాలంటే నేరుగా ఫోన్ ద్వారా అకౌంట్ లోకి డబ్బు చెల్లించవచ్చు.

### సీమ ముఖచిత్రం మార్చింది టీడీపీనే

అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం. ఉత్తరాంధ్రపై ప్రత్యేక శ్రద్ధ పెడతాం. అమరావతి పూర్తి చేస్తాం. సాగునీరు ఇవ్వడం ద్వారా సీమ స్థితిగతులు మార్చాలని ఎన్టీఆరే మొదట సంకల్పం చేశారు. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలో ఫ్యాక్షనిజం అంతం చేశాము. తెలుగుగంగ, కేసీ కెనాల్, హంద్రీనీవా, నగరి గాలేరు, ముచ్చుమర్రి పూర్తి చేసింది టీడీపీనే. సీమ ముఖచిత్రం మార్చిన పార్టీ టీడీపీనే. 30 ఏళ్ల క్రితమే ఇజ్రాయిల్ నుంచి డ్రిప్ ఇరిగేషన్ తెచ్చి 90 శాతం సబ్సిడీతో మైక్రో ఇరిగేషన్ ఇచ్చింది టీడీపీనే. గత ఐదేళ్లలో ఒక్కపైసా కూడా ఇరిగేషన్‌కు ఖర్చు పెట్టలేదు. 2014 - 19లో రూ. 12 వేల కోట్లు ఖర్చు పెట్టాం. హంద్రీనీవా వెడల్పు చేస్తున్నాం. ఈ ఏడాదే పూర్తి చేసి చివరి భూములకు నీరిస్తాం. పోలవరం-బనకచర్లకు శ్రీకారం చుట్టబోతున్నాం. కడప జిల్లా కొప్పర్తి, కర్నూలు జిల్లా ఓర్వకల్లుల పారిశ్రామిక వాడలుగా తీర్చిదిద్దుతున్నాం. రాష్ట్రంలో 5 రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను ప్రారంభిస్తున్నాం. విశాఖ, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి , అనంతపురం కేంద్రాలుగా ప్రతి కుటుంబంలో ఎంట్రప్రెన్యూర్‌ను తయారుచేస్తాం. మండల పార్టీ అధ్యక్షులు, పార్లమెంటరీ నేతలు, క్లస్టర్ ఇన్ చార్జులు , మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు సమర్థ నాయకత్వాన్ని తయారుచేసుకోవాలి. శక్తి పెంచుకోవాలి. మనది పొలిటికల్ గవర్నెన్స్. ప్రతి కార్యకర్త ఈ ప్రభుత్వంలో భాగస్వామి అయ్యి వారి ద్వారా పాలన జరిగినప్పుడు నిజమైన పొలిటికల్ గవర్నెన్స్ సాధ్యం. ప్రభుత్వానికి, పార్టీకి అనుసంధానం పెరగాలి. దానికి మహానాడు ఒక వేదిక కావాలి. మహానాడు ద్వారా ఒకటే చెబుతున్నాను. ఏపీని, తెలుగుజాతిని నెంబర్ వన్ చేసే వరకూ నిరంతరం పనిచేస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు

### పహల్గాం మృతులు, వీర సైనికులకు నివాళి :

మరోవైపు మహానాడుకు వచ్చిన టీడీపీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు సాంస్కృతిక కార్యక్రమాలు, మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం ఫోటోగ్యాలరీని తిలకించారు. రక్త దాన శిబిరంలో పాల్గొన్నారు. అలాగే సభ ప్రారంభమైన తర్వాతపహల్గాం మృతులకు, ఆపరేషన్ సిందూర్‌లో పోరాడి వీరమరణం పొందిన సైనికులకు సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అటు తెలుగుదేశం పార్టీలో మరణించిన వారికి కూడా సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## తల్లిని అవమానించారు.. అర్థమైందా రాజా!

మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీ సమావేశాల నుంచి బయటకు వచ్చేసిన చంద్రబాబు.. విలేకర్ల సమావేశంలో కన్నీళ్లు పెట్టుకున్న ఘటన తెలిసిందే. అప్పటి గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆ తర్వాత వల్లభనేని వంశీ నారా భువనేశ్వరికి క్షమాపణలు కూడా చెప్పారు. తాను పొరపాటున వ్యాఖ్యలు చేశానని.. ఎమోషన్‌లో ఒక పదం తప్పుగా దొర్లినమాట వాస్తవమని అంగీకరిస్తూ నారా భువనేశ్వరికి క్షమాపణలు తెలియజేశారు. భువనేశ్వరిపై తన వ్యాఖ్యలకు పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. అయితే ఈ ఘటన ఏపీ రాజకీయాల్లో సంచలనం రేపింది. చంద్రబాబు అసెంబ్లీ కౌరవసభ అని.. మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాతే అసెంబ్లీలోకి అడుగుపెడతానంటూ వచ్చేశారు. ఆ తర్వాత వైసీపీ, టీడీపీ నేతల మధ్య ఈ ఘటనపై వాదోపవాదాలు అనేకం జరిగాయి. ఇక 2024 ఎన్నికల్లో టీడీపీ కూటమి గెలిచి అధికారంలోకి వచ్చింది. గన్నవరం నుంచి పోటీ చేసిన వల్లభనేని వంశీ ఓడిపోయారు. అయితే గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి, సత్యవర్ధన్ కిడ్నాప్ ఆరోపణలు, నకిలీ ఇళ్లపట్టాల కేసులలో వల్లభనేని వంశీ మోహన్ రిమాండ్‌లో కొనసాగుతున్నారు. గత కొన్ని నెలలుగా వల్లభనేని వంశీ జైలులో ఉన్నారు. తాజాగా వల్లభనేని వంశీ ఆరోగ్య దెబ్బతిన్నదంటూ వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే మహానాడులో ప్రసంగించిన నారా లోకేష్.. అప్పటి అసెంబ్లీ ఘటనను ప్రస్తావించడం.. తల్లిని అవమానిస్తే ఏమవుతుందో అర్థమవుతుందా రాజా అంటూ కామెంట్ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.మరోవైపు మహానాడులో ప్రసంగించిన నారా లోకేష్.. తెలుగు ప్రజల కోసం తొలి నుంచీ పోరాడుతోంది తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు. మహానాడు కార్యక్రమంలో మొదటి రోజు నారా లోకేష్ ఆరు శాసనాలను ప్రతిపాదించారు. తెలుగు జాతి విశ్వఖ్యాతి, స్త్రీ శక్తి, యువగళం, అన్నదాతకు అండగా, పేదల సేవల్లో సోషల్ రీఇంజనీరింగ్, కార్యకర్తలే అధినేత అంటూ ఆరు శాసనాలను నారా లోకేష్ ప్రతిపాదించారు.

# అవమానించిన చోటనుంచే జైత్రయాత్ర చేశారు! మీలాంటి కార్యకర్తలే మాకు స్ఫూర్తిగా నిలిచారు! ఉత్తరాంధ్ర సైకిల్ యాత్రికులకు లోకేష్ అభినందన

ప్రజభూమిప్రతినిది కడప:



అవమానించిన చోటే సైకిల్ పై జైత్రయాత్ర చేసిన మీలాంటి పసుపు సైనికులే మాకు స్ఫూర్తి, ప్రతిపక్షంలో ఉండగా అధినేతకు అండగా మీలాంటి వారు అందించిన సంఘీభావంవల్లే గత ఎన్నికల్లో విజయఢంకా మోగించామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ ఎచ్చెర్ల నియోజకవర్గానికి చెందిన కార్యకర్తలను అభినందించారు. గత ప్రభుత్వంలో పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆయనకు సంఘీభావంగా 2023 అక్టోబర్ 2న ఎచ్చెర్ల నియోజకవర్గానికి చెందిన నిద్రవెంగి రామకృష్ణ, చిల్లా రామసూరి, నిద్రవెంగి ఆదినారాయణ, బోయ పెంటారెడ్డి, ఎన్. సుందర్ రావు, సరగడ రమేష్ అనే కార్యకర్తలు ఎచ్చెర్ల నుంచి కుప్పం వరకు సైకిల్ యాత్ర ప్రారంభించారు. సైకిల్ యాత్ర పుంగనూరు నియోజకవర్గం సుదాలమెట్టకు చేరుకున్న సమయంలో 2023 అక్టోబర్ 20న వైసిపికి చెందిన చెంగలాపు సూరి, మరికొందరు అతడి అనుచరులు టిడిపి కార్యకర్తలను చొక్కాలు విప్పించి తీవ్రంగా అవమానించి అడ్డుకున్నారు. ఆనాటి వైసిపి నాయకుల ఆ అరాచక పర్వం రాష్ట్రవ్యాప్తంగా సంచలనమై సోషల్ మీడియాలో వైరల్ అయింది అయితే పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఎక్కడైతే యాత్ర నిలిపివేశారో అక్కడి నుంచి ఆ ఆరుగురు టిడిపి కార్యకర్తలు సోమవారం సైకిల్ పై జైత్రయాత్ర ప్రారంభించి కడప మహానాడుకు చేరుకున్నారు. విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు నేతృత్వంలో ఆ కార్యకర్తలు మంగళవారం సాయంత్రం కడప మహానాడు ప్రాంగణంలో యువనేత నారా లోకేష్ ను కలిశారు. ఈ సందర్భంగా యువనేత లోకేష్ వారిని అభినందిస్తూ... అరాచకపాలనపై మీవంటి వారు ధైర్యంగా గళమెత్తడం వల్లే గత ఎన్నికల్లో వైసిపికి ప్రజలు బుద్ధిచెప్పారని అన్నారు. కార్యకర్తలకు ఎటువంటి కష్టమొచ్చినా తాను అండగా ఉంటానని యువనేత లోకేష్ భరోసా ఇచ్చారు. లోకేషన్న ఇచ్చిన భరోసా తమకు కొండంత ధైర్యాన్నిచ్చిందని, భవిష్యత్తులో పార్టీకోసం మరింత ఉత్సాహంతో పనిచేస్తామని సైకిల్ యాత్రీకులు సంతోషం వ్యక్తంచేశారు.

# జవహర్‌లాల్ నెహ్రూకు ఘన నివాళి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా ఆదేశాల మేరకు సత్య సాయి జిల్లా డిసిసి అధ్యక్షులు యం.యచ్.ఇనాయతుల్లా ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సంధర్భంగా మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ యం. ఇ. కిఫాయతుల్లా పట్టణంలో ఉన్న నెహ్రూ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కిఫాయతుల్లా మాట్లాడుతూ, జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశం స్వాతంత్ర్యం తర్వాత అనేక సంస్కరణలు చేపట్టారని పేర్కొన్నారు. ఆయన ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో సంస్కరణలకు శ్రీకారం చుట్టారని, విద్యా రంగంలో ఆయన ప్రాథమిక, ఉన్నత విద్యా సంస్థలను స్థాపించారని తెలిపారు. అలాగే బహుళ పార్టీ ప్రజాస్వామ్యాన్ని ప్రోత్సహించారని, ఇది భారతదేశం యొక్క అభివృద్ధికి దోహద పడిందన్నారు.కుల వివక్షత , ఇతర సామాజిక అన్యాయాలను వ్యతిరేకించి సమాజంలో సమతాస్థితిని నెలకొల్పడానికి ప్రయత్నించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా థియేటర్లపై ఆకస్మిక తనిఖీలు : అనేక లోపాలు గుర్తింపు

ప్రజాభుమి సామర్లకోట,



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సామర్లకోటలో ఉన్న సినిమా థియేటర్లపై ఆకస్మిక తనిఖీలు చేపట్టి పలు లోపాలు గుర్తించినట్లు సామర్లకోట మండల తాసిల్దార్ కొవ్వూరి చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు. మంగళవారం రాత్రి ఆయన తనిఖీల అనంతరం మీడియాతో మాట్లాడుతూఈ తనిఖీలో తాను, స్టేషన్ హౌస్ ఆఫీసర్, పెద్దాపురం ఫైర్ ఆఫీసర్ , మున్సిపల్ శానిటేషన్ సెక్రటరీ మరియు గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. తొలుత స్థానిక జయలక్ష్మి థియేటర్ కాంప్లెక్స్‌లో ఉన్న స్క్రీన్-1 మరియు స్క్రీన్-2 (జయలక్ష్మి, మినీ జయలక్ష్మి) తనిఖీ చేయగా, ఫిలిమ్స్ డివిజన్ సర్టిఫికేట్ లేకపోవడం,

-మున్సిపల్ శానిటేషన్ సర్టిఫికేట్ , సౌండ్ సర్టిఫికేట్ లేనట్లు గుర్తించామన్నారు.

- 12 ఫైర్ ఎక్ట్వింగ్ చర్స్ ఉన్నప్పటికీ వాటిలో 9 ఇప్పటికే వ్యాలిడిటీ ముగిసిందని, మిగతా 5కి తేదీలు స్పష్టంగా లేవన్నారు. అలాగే థియేటర్లో అన్ బ్రాండెడ్ కు చెందిన 77 పొటాటో చిప్స్ ప్యాకెట్లను సీజ్ చేసి నట్లు తాసిల్దార్ చెప్పారు.అనంతరం రాత్రి 7:30 గంటలకు విఘ్నేశ్వర థియేటర్‌ను తనిఖీ చేయగా, అన్ని సర్టిఫికెట్లు సక్రమంగా ఉండటం, ఫైర్ ఎక్స్టింగిషర్లు 2026 జనవరి వరకు వ్యాలిడ్ ఉండటం వెల్లడైంది. అయితే షో నడుస్తుండగా కేవలం 11 మంది ప్రేక్షకులు మాత్రమే ఉన్నాతన్నారు.ఈ తనిఖీల్లో వెలుగు చూసిన లోపాలపై సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోనున్నట్లు తహశీల్దార్ వెల్లడించారు.

# మనమిత్ర పారిశ్రామిక సేవలపై అవగాహన కల్పించండి

- సేవలను సద్వినియోగం చేసుకునేలా పారిశ్రామిక వర్గాలను ప్రోత్సహించండి
- గడువుకు ముందే పారిశ్రామిక అనుమతుల జారీపై దృష్టిపెట్టండి
- పారిశ్రామిక యూనిట్లకు రూ. 4.13 కోట్లు మేర ప్రోత్సాహకాలకు ఆమోదం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజభూమిప్రతినిది,విజయవాడ:



రాష్ట్ర ప్రభుత్వం యాప్ ఆధారిత డిజిటల్ వాట్సాప్ గవర్నెన్స్ (మనమిత్ర) ద్వారా ప్రజలకు 500కు పైగా సేవలు అందిస్తోందని, ఇందులో అందుబాటులో ని పారిశ్రామిక సేవలపై పారిశ్రామికవేత్తలు, పారిశ్రామిక సంఘాలకు అవగాహన కల్పించి, సద్వినియోగం చేసుకోవాలని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం వర్చువల్‌గా జరిగింది. ఈ సమావేశంలో పారిశ్రామిక విధానాల కింద పరిశ్రమలకు ప్రోత్సాహకాలు, పారిశ్రామిక అనుమతులు తదితరాలపై చర్చించారు. 2025, ఏప్రిల్ 1 నుంచి మే 26 వరకు సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా పారిశ్రామిక అనుమతులకు సంబంధించి 824 దరఖాస్తులు స్వీకరించగా, ఇప్పటికే 762 దరఖాస్తులు ఆమోదం పొందాయని పరిశ్రమల శాఖ అధికారులు వివరించగా.. మిగిలిన దరఖాస్తులను కూడా నిర్దేశ గడువుకు ముందే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. పారిశ్రామిక అభివృద్ధి విధానం (2015-20), పారిశ్రామిక అభివృద్ధి విధానం (2020-23), పారిశ్రామిక అభివృద్ధి విధానం (2023-27) కింద ఎంఎస్ఎంఈ రంగానికి అందించే ప్రోత్సాహకాలపై స్క్రుటినీ కమిటీ సమావేశాలు నిర్వహించగా 90 క్లెయిమ్‌లకు రూ. 4.13 కోట్లు మేర ప్రతిపాదనలు పంపగా.. వీటిపై తాజాగా చర్చించి డీఐఈపీసీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేగవంతమైన పారిశ్రామిక వృద్ధి లక్ష్యంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలన ప్రోత్సహించాల్సిన అవసరముం దన్నారు. రాష్ట్ర ప్రభుత్వ కొత్త పారిశ్రామిక అభివృద్ధి విధానం 4.0.. పారిశ్రామిక రంగం అపార అభివృద్ధికి చోదక శక్తిగా ఉందని, పరిశ్రమల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న వనరులపై ఔత్సాహికులకు అవగాహన కల్పించాలన్నారు. పారిశ్రామిక అనుమ తులకు సంబంధించిన దరఖాస్తులను నిర్దేశ గడువు (ఎస్ఎల్ఏ)కు ముందే పరిష్కరించేందుకు కృషిచేయాల న్నారు. అదేవిధంగా ఏపీఐఐసీ నుంచి 13 రకాల సేవలను వాట్సాప్ గవర్నెన్స్‌తో అనుసంధానినంచడం జరిగిందని.. వీటిపై పారిశ్రామిక వర్గాలకు అవగాహన కల్పించాలన్నారు. పీఎంఈజీపీ ద్వారా ఎంఎస్ఎంఈ యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకుల నుంచి రుణ మంజూరు జరిగిన యూనిట్లు త్వరితగతిన ప్రారంభమయ్యేలా చూడాలని, పీఎం విశ్వకర్మ దరఖాస్తులపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, ఇన్‌ఛార్జ్ జిల్లా పరిశ్రమల అధికారి ఆర్.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్య యోగం..- యోగాసనాలు మనిషి ఆరోగ్యానికి దారిదీపాలు

- విజయవంతంగా యోగాంధ్ర మాసోత్సవాల ఏడో రోజు కార్యక్రమాలు
- వీఎంసీ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్

ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ:



మనిషి సంపూర్ణ ఆరోగ్యానికి మార్గం వేసే యోగా విశిష్టతపై ప్రజలకు అవగాహన కల్పించి, జీవితంలో యోగాసనాల అభ్యసనను భాగం చేసుకునేలా ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర మాసోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా, విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డులో ప్రతిరోజూ యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయని విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్ తెలిపారు.మంగళవారం బీఆర్‌టీఎస్ రోడ్డు శారదా కళాశాల వద్ద జరిగిన ఏడో రోజు యోగాసనాల కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్ వివిధ శాఖల అధికారులతో కలిసి యోగాసనాలను ప్రాక్టీస్ చేశారు. అమరావతి యోగా అండ్ ఏరోబిక్స్ అసోసియేషన్ ప్రతినిధి సత్యనారాయణ మార్గనిర్దేశనంలో యోగాసనాల అభ్యసన కార్యక్రమం జరిగింది.కార్యక్రమం సందర్భంగా వీఎంసీ అదనపు కమిషనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ యోగాసనాలు మనిషి ఆరోగ్యానికి దారిదీపాలని, ప్రతిఒక్కరూ యోగా, ధ్యానాన్ని జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర మాసోత్సవాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని, యోగాను నేర్చుకొని జీవితాంతం ఆచరించాలని సూచించారు. మన భారతీయ సంస్కృతి ప్రపంచానికి ఇచ్చిన అమూల్య బహుమతి యోగా అని, ఇది కేవలం శారీరక ఆరోగ్యానికే కాకుండా మానసిక ఆరోగ్యానికి దృఢత్వం చేకూర్చుతుందని పేర్కొన్నారు. యోగాచరణను ఏదో ఒక్కరోజుకే పరిమితం చేయకుండా తమ జీవనశైలిలో భాగం చేసుకోవడం ద్వారా రోజువారీ పనిలో మంచి ఫలితాలు సాధించేందుకు అవకాశముంటుందన్నారు .జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, ఆయుష్ అధికారి డా. రామత్లేహి, మెడికల్ ఆఫీసర్ డా. వై.రత్న ప్రియదర్శిని, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, నగర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం -జిల్లా కలెక్టర్

**జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో యోగాంధ్ర ర్యాలీ, మానవహారం..**

ప్రజాభుమి ప్రతి నిధి,మచిలీపట్నం:



యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించుకోవచ్చని, ప్రతి ఒక్కరూ యోగాను జీవనశైలిలో భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు.

యోగాంధ్ర %-%2025 కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ వారి నేతృత్వంలో మచిలీపట్నం నగరంలోని జిల్లా పరిషత్ సర్కిల్ నుండి సాయిబాబా గుడి వరకు పెద్ద ఎత్తున యోగాంధ్ర సామూహిక ర్యాలీ చేద్దాం చేద్దాం యోగా చేద్దాం, సంపూర్ణ ఆరోగ్యం యోగాతోనే, యోగాతో ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ నిర్మిద్దాం, వంటి పలు యోగా నినాదాలతో ప్లకార్డులు పట్టుకొని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, డి ఆర్ ఓ కే చంద్రశేఖర రావు, కృష్ణా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కే రాంజీ, అధికారులు, ఉద్యోగులు, యోగ గురువులు శిక్షకులు తదితరులతో కలిసి పాల్గొన్నారు. ర్యాలీ, మానవహారం నిర్వహించి ప్రాణం ఉన్నంతవరకు ప్రాణాయామం చేద్దాం .. అవయవాలు ఉన్నంతవరకు ఆసనాలు వేద్దాం.. అంటూ అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నెల జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రదర్శనలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రాష్ట్ర ప్రజలను ఆరోగ్యవంతులుగా ఉంచేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, యోగ సాధన ద్వారా మంచి ఆరోగ్యం పెంపొందించడం, తద్వారా ఆరోగ్యంపై ప్రజలు పెట్టే ఖర్చును తగ్గించడంతోపాటు, ప్రజారోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టే ఖర్చులు తగ్గించి అభివృద్ధిని సాధించటం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గత సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు నుంచి యోగ సాధన చేయటం ప్రారంభించానని, నేటి వరకు దానిని కొనసాగిస్తూ శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించుకున్నానని తన వ్యక్తిగత అనుభవాన్ని ఆయన ఈ సందర్భంగా పంచుకున్నారు.

జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు మాట్లాడుతూ యోగా విశిష్టతను ప్రజలందరికీ తెలియజేసేందుకు యోగాంధ్ర %-%2025 కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. యోగ ప్రక్రియ అనేది భారతదేశం ప్రపంచానికి ఇచ్చిన ఒక గొప్ప వరం అని పేర్కొన్నారు. ఎలాంటి ఖర్చు లేకుండా యోగా సాధన ద్వారా మంచి ఆరోగ్యాన్ని పెంపొందించు కోవచ్చని, ప్రతిరోజూ సూర్య నమస్కారాలు, ప్రాణా యామం, ధ్యానం చేసి పని ఒత్తిడిని అధిగమిస్తానని ఆయన తన స్వానుభవాన్ని పంచుకున్నారు. ప్రజలు యోగా విశిష్టతను గుర్తించి ప్రయోజనం పొందాలని ఆయన సూచించారు. కృష్ణా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కే రాంజీ మాట్లాడుతూ సమాజంలోని యువత యోగ సాధన పట్ల మక్కువ పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ యోగాను సాధన చేయవచ్చని, తల్లితండ్రులు గురువులు తమ పిల్లలను యోగా వైపు ప్రోత్సహించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, అదనపు ఎస్పీ సత్యనారాయణ, బందరు ఆర్డీవో కే స్వాతి, జడ్పీ ఇన్చార్జి సీఈవో ఆనంద్ కుమార్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారిణి ఝాన్సీ లక్ష్మి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ఠ, కృష్ణా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఉషా, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, జిల్లా ఆయుష్ శాఖ అధికారి డాక్టర్ జావేద్ ఖాన్, పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి చిన నరసింహులు, హౌసింగ్ పీడీ వెంకటరావు, డిటిడబ్ల్యూఓ ఫణి ధూర్జటి, ఆర్ ఐ ఓ సాల్మన్ రాజు, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, సమాచార శాఖ డిడి వెంకటేశ్వర ప్రసాద్, ఆర్టీసీ డిఎం పెద్దిరాజు, బీసీ సంక్షేమ అధికారి రమేష్, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, ఐ ఆర్ సి ఎస్ కార్యదర్శి డాక్టర్ శంకర్నాథ్ తదితర జిల్లా అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, యోగా గురువులు చింతయ్య, రమేష్, శిక్షకులు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, ఆయుష్ డాక్టర్లు, ఐ ఆర్ సి ఎస్ వాలంటీర్లు, క్రీడా విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలనతో అరాచకం

- తప్పుడు కేసులతో రాజకీయ కక్షసాధింపు
- పిన్నెల్లి సోదరులపై అక్రమ కేసుల బనాయింపు దుర్మార్గం
- ఒత్తిళ్ళతో పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేశారు
- గీత దాటిన పోలీసులను న్యాయ వ్యవస్థ ముందు నిలబెడతాం

: వైయస్ఆర్‌సీపీ నాయకుల ఆగ్రహం

ప్రజాభుమి ప్రతి నిధి,నరసరావుపేట:

కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన పేరుతో అరాచకం సృష్టిస్తున్నారని వైయస్ఆర్‌సీపీ నేతలు మాజీ మంత్రి విడదల రజిని, మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జీ సుధీర్ భార్గవ్‌రెడ్డిలు మండిపడ్డారు. నరసరావుపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ, పోలీసులను కేవలం రాజకీయ కక్షసాధింపులకు వాడుతున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడిపై జంట హత్యల కేసును బనాయించడం ఈ దుర్మార్గ పాలనకు పరాకాష్టగా మారిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రాజకీయ ఒత్తిళ్ళతో గీత దాటి వ్యవహరిస్తున్న పోలీసులు భవిష్యత్తులో న్యాయ వ్యవస్థ ముందు దోషులుగా నిలబడక తప్పదని హెచ్చరించారు. ఇంకా వారు ఏమన్నారంటే...

**- రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ 'ఏపీ పొలిటికల్ సర్వీస్'గా మారింది**

**: మాజీ ఎమ్మెల్యే విడదల రజిని**

రాష్ట్రంలో ఏడాది కాలంగా రెడ్‌బుక్ పాలన కొనసాగుతోంది. వైయస్ఆర్‌సీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలను వేధించడానికి అక్రమ కేసులు బనాయించి, జైళ్ళకు పంపుతున్నారు. అలాంటిదే పల్నాడు జిల్లా గుండ్లపాడులో జరిగిన జంటహత్యల కేసుల్లో వైయస్ఆర్‌సీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిలను కూడా ఇరికించి ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. టీడీపీకి చెందిన నాయకులు తోట వెంకట్రామయ్య, జవిశెట్టి శ్రీనివాస్‌లు కలిసి తమ పార్టీకే చెందిన జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావులను హతమార్చారు. ఈ హత్య తరువాత జిల్లా ఎస్పీ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ జంట హత్యల కేసులో చనిపోయిన వారు, చంపిన వారు కూడా తెలుగుదేశం పార్టీకి చెందిన వారేనని చాలా స్పష్టంగా వెల్లడించారు. జంటహత్యల్లో మృతుడు వెంకటేశ్వరరావు గత మూడు దశాబ్ధాలుగా తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక సభ్యుడుగా కొనసాగుతున్నారు. గత ఎన్నికల్లోనూ వీరు చాలా చురుకుగా రాజకీయాల్లో పాల్గొన్నారు. వారి మధ్య వర్గపోరు వల్లే ఈ హత్యకు కారణం. అయినా కూడా ఏ మాత్రం సంబంధం లేని మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి, ఆయన సోదరుడి పేర్లను ఈ కేసులో ఇరికించడం దారుణం. మృతుల కుటుంబసభ్యులు కూడా టీడీపీలోని వర్గపోరు వల్ల ఈ హత్యలు జరిగాయని చెప్పారు. టీడీపీ ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ఆ కుటుంబాలను కలిసిన తరువాత ఇందులో వైయస్ఆర్‌సీపీ నేతలు పిన్నెల్లి, ఆయన సోదరుడు ఉన్నారంటూ ఆరోపణలు చేశారు. అప్పటి నుంచి పోలీసులు కూడా అదే కోణంలో కేసును నమోదు చేయడం ప్రారంభించారు. ఈ హత్య ఎందుకు జరిగిందనేది అందరికీ తెలుసు. ఇటీవలే హరికృష్ణ అనే యువకుడిపై ఎంత దారుణంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించి, కనీసం నడవలేని స్థితికి తీసుకువచ్చారో అందరూ చూశారు. మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిపైనా, చిలుకులూరిపేటలో నాపైన కూడా పోలీసులు దౌర్జన్యానికి పాల్పడ్డారు. రాజకీయ మెప్పుదల కోసం పోలీసులు పనిచేస్తుండటం వల్లే ఇటువంటి పరిణామాలు ఎదురవుతున్నాయి. గత వైయస్ఆర్‌సీపీ పాలనలో అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో పాలన చేస్తే, నేడు రెడ్‌బుక్ రాజ్యాంగం ప్రకారం పోలీసులు పనిచేస్తున్నారు. ఎల్లకాలం టీడీపీనే అధికారంలో ఉంటుందనే భ్రమల నుంచి గీత దాటి వ్యవహరిస్తున్న పోలీసులు గ్రహించాలి. తప్పు చేసిన వారు అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిగా న్యాయవ్యవస్థ ముందు దోషులుగా నిలబడే పరిస్థితి వస్తుంది. కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై తప్పుడు మైనింగ్ వ్యవహారంలో కేసులు పెట్టారు. ఆయనను అరెస్ట్ చేసి జైలుకు పంపారు. జగన్ గారి హయాంలో గుడ్ గవర్నెన్స్ ఉంటే, నేడు చంద్రబాబు పాలనలో హరాష్ గవర్నెన్స్ కనిపిస్తోందని మాజీ మంత్రి విడదల రజని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**- ప్రజల దృష్టి మళ్ళించేందుకే ఇలాంటి తప్పుడు కేసులు**

**: సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జి.సుధీర్ భార్గవ్‌రెడ్డి**

వైయస్అఆర్‌సీపీ నేతలపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారు. దీనిలో భాగంగానే మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడిపై అక్రమ కేసులు బనాయించారు. ఇప్పటికే వారిపై అనేక కేసులు నమోదు చేసి వేధించారు. తాజాగా వెల్దుర్తి మండలంలో జరిగిన జంట హత్యలు టీడీపీలోని ఆదిపత్యపోరు కారణంగా జరిగితే, దానిలో పిన్నెల్లి సోదరులను ఇరికించి, ఎఫ్ఐఆర్ నమోదు చేయడం అత్యంత దుర్మార్గం. మృతుల బంధువులే ఇది టీడీపీ వారి వల్లే జరిగిందని చెబుతున్నా, జిల్లా ఎస్పీ సైతం దీనినే ధ్రువీకరించినా కూడా స్థానిక టీడీపీ ఎమ్మెల్యే ఒత్తిళ్ళతో పిన్నెల్లిపై తప్పుడు కేసులు నమోదు చేశారు. ఇటువంటి దుర్మార్గాలను సహించేది లేదు. న్యాయపరంగా దీనిపై పోరాడతాం. పిన్నెల్లి సోదరులకు పార్టీ పరంగా అండగా ఉంటామని సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జి.సుధీర్ భార్గవ్‌రెడ్డి తెలిపారు.

**.- పిన్నెల్లి సోదరులను ఎలా బాధ్యులుగా చేస్తారు?**

**: మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**

ఈ నెల 24న గుండ్లపాడుకు చెందిన జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు అనే టీడీపీ నాయకుల హత్యలు జరిగాయి. ఈ జంటహత్యలకు టీడీపీలోని వర్గపోరు కారణమని, చనిపోయినవారు, ముద్దాయిలు కూడా తెలుగుదేశం పార్టీకి చెందినవారేనని జిల్లా ఎస్పీ మీడియా సమావేశంలోనే ప్రకటించారు. కానీ హటాత్తుగా ఈ కేసులో వైయస్ఆర్‌సీపీకి చెందిన నాయకులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి పేర్లను ఎఫ్ఐఆర్‌లో ఎక్కించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి వైయస్సార్‌సీపీ నేతలను లక్ష్యంగా చేసుకుని తప్పుడు కేసులు నమోదు చేయడం ఒక అలవాటుగా మారింది. పేర్ని నాని కుటుంబంమీద, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వల్లభనేని వంశీ, నందిగాం సురేష్ ఇలా పలువురు నాయకులపై పెద్ద ఎత్తున తప్పుడు కేసులు పెట్టి వేధించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ రాష్ట్రంలో జరుగుతున్న ఆటవిక పాలనకు ఇది నిదర్శనం.

## ఆంధ్రప్రదేశ్లో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది

### మాజీ ఎంపీ బాబురావు

ప్రజా భూమి, జీలుగుమిల్లి




ఆంధ్ర రాష్ట్రంలో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మాజీ పార్లమెంటు సభ్యులు ఏం బాబురావు అన్నారు. మండలంలోని జగన్నాధపురం గ్రామంలో ఏర్పాటు చేసిన గిరిజన సంఘం జిల్లా స్థాయి శిక్షణ తరగతులు ఉద్దేశించి భద్రాచలం మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మీడియా బాబురావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమాయక గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి ప్రకటించాలని అలానే ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ పోస్టులు మినహాయించాలని అలానే ఆదివాసి ఉద్యోగ నియమిక చట్టం చేయాలని పోలవరం నిర్వాసితుల పరిహారం పునావాసులు వెంటనే కల్పించాలని, రానున్న గోదావరి వరదలు దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సహాయక చర్యలు సిద్ధపడాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదివాసి చట్టాలు హక్కులు ప్రతిష్టంగా అమలై దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ శిక్షణ తరగతులు గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ, జిల్లా కార్యదర్శి ధర్మం రమేష్, కమిటీ సభ్యులు తెల్లం దుర్గారావు, కారం భాస్కర్, బుల్లెమ్మ గుజ్జు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిరోజు యోగ చేయడం వల్ల మానసిక ఆనందం కలుగుతుంది

### ఇంచార్జ్ ఎంపీడీవో అఖిల్

ప్రజా భూమి, జీలుగుమిల్లి



ప్రతీరోజు యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంచుకోవచ్చని జీలుగుమిల్లి ఇంచార్జ్ ఎంపిడిఓ నిఖిల్ మధు చరణ్ చెప్పారు. జీలుగుమిల్లి మండలం అంకంపాలెం లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన చెరువు పనులు చేస్తున్న పనిప్రదేశంలో పనివారికి యోగ ద్వారా లభించే శారీరక, మానసిక ఆరోగ్య జీవన విధానంపై అవగాహన కలిగించి యోగా సాధన చేయించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ నిఖిల్ మధు చరణ్ మాట్లాడుతూ యోగా ఒక ఆరోగ్యకరమైన జీవన విధానమని, ప్రతీ రోజు యోగా అభ్యాసం చేస్తే శారీరక, మానసిక ఆరోగ్యం పొందవచ్చన్నారు. జూన్, 21 వతేదీన దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రపంచ యోగా దినోత్సవాన్ని మన రాష్ట్రంలో నిర్వహించడం నిజంగా మనకు గర్వకారణమన్నారు. యోగా ను ప్రతీ ఒక్కరూ తమ దినచర్యగా చేసుకొవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

## పిసా చట్టాన్ని అమలు చేయాలి తహసిల్దార్కి వినతి

ప్రజాభూమి, వేలేరుపాడు



ప్రతి గ్రామంలో కూడా పీసా కమిటీలను, చట్టాలను పటిష్టంగా అమలు చేయాలనీ, అక్రమ కట్టడాలపై ఎమ్మార్వో ఆర్ ఐ లు ఎల్.టి.ఆర్ కేసులు బుక్ చేసి అక్రమ కట్టడాలని తొలగించవలసిందిగా మంగళవారం పిసా సభ్యులు కోరారు .అక్రమ కట్టడాలకు కరెంటు మీటర్లు కూడా ఇవ్వకూడదని, ఇచ్చిన యెడల వారి పైన కూడా కేసులు బుక్ చేయవలసిందిగా కోరారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మిగిలిన వారికి అందించాలని, ప్యాకేజీ లు అందిన వారిని ఇక్కడ నుండి ఆర్ అండ్ ఆర్ కాలనీకి తరలించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ భూముల్లో గిరిజనేతరులు వ్యవసాయం చేయరాదనీ, చేసిన యడల వారిపై ఎల్ టి ఆర్ కేసులు కూడా బుక్ చేయవలసిందిగా కోరారు. ఈ అక్రమ కట్టడాల విషయంలో గిరినేతరలకు బినామీలుగా ఉన్న ,గిరిజనుల రేషన్ కార్డుల ను రద్దు చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో పిసా మండల కమిటీ అధ్యక్షులు కెచ్చల మాధవరెడ్డి , పిసా మండల కమిటీ ప్రధాన కార్యదర్శి కోఆర్డినేటర్ వూకే ముత్యాలరావు, ఉపాధ్యక్షులు కాకా విజయ్, సహాయ కార్యదర్శి కంగల గంగరాజు ,కోశాధికారి సోడే మోహన్ రావు, అన్ని గ్రామాల్లో ఉపాధ్యక్షులు కార్యదర్శులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తహసిల్దార్ కి వినతి పత్రం అందించారు.

## పలు షాపుల యజమానులకు లేబర్ ఆఫీసర్ అంటూ బెదిరింపులు

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి

ఏలూరు నగరంలో ఉన్న పలు షాపు యజమానులకు కొంతమంది అపరిచిత వ్యక్తులు లేబర్ ఆఫీసర్ అని చెప్పి షాపు లైసెన్స్ ఉందా, లేదా రెన్యువల్ చేయాలి, రిజిస్టర్లు చూపాలి అని లేనిచో షోకాజ్ నోటీసులు, జరిమానాలు విధిస్తాము అని బెదిరింపు ఫోన్ కాల్స్ చేస్తున్నారని, అలాగే అవినీతి ,అక్రమాలకు పాల్పడుతున్నారని కార్మిక శాఖ దృష్టికి వచ్చినట్లు ఏలూరు సహాయ కార్మిక కమీషనరు జి. నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఈవిధముగా ది 15.05.2025 రాత్రి సమయం లో ఏలూరు నగరం ,రామకృష్ణ పురం మినీ బైపాస్ నందు గల లక్ష్మి కార్ ఎలక్ట్రికల్ వర్క్స్ యజమాని అయిన ఉప్పులూరి హేమశంకర్ అను వ్యక్తికీ ఇటువంటి బెదిరింపు ఫోన్ కాల్ చేయడం తో సదరు యజమాని ఈ కార్యాలయ నందు మరియు పిజిఆర్ఎస్ నందు ఫిర్యాదు చేశారని, కావున ఇటువంటి అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ కు స్పందించ వద్దు అని షాపు యజమానులకు మరియు ఛాంబర్ అఫ్ కామర్స్ ,ఏలూరు వారికి తెలియజేయడమైనదన్నారు. ఎలాంటి బెదిరింపు ఫోన్ కాల్స్ మీకు వచ్చిన ఎడల కార్మిక శాఖ అధికారులను, 9492555073, 9492555074, 9492555075 ఫోన్ నెంబర్లకు సంప్రదించవచ్చన్నారు.

## అమలు కాని హామీలతో ఆదివాసీలను మభ్య పెట్టవద్దు

### 13 వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం

అమలు కాని హామీలతో ఆదివాసీలను మభ్య పెట్టవద్దని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జలగం రాంబాబు అన్నారు. షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం, తదితర హామీలతో ఆదివాసి ఐక్య కార్యాచరణ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 13వ రోజుకు చేరుకున్నాయి. దీక్షా శిబిరాన్ని ప్రారంభించిన జలగం రాంబాబు మాట్లాడుతూ హామీలతో ఆదివాసి సమాజాన్ని మభ్య పెట్టడం సరికాదన్నారు. ఇటీవల ఏర్పాటుచేసిన గిరిజన సలహా మండలిని వెంటనే సమావేశపరిచి, ఏజెన్సీ ప్రాంతం ఉద్యోగ నియామక చట్టం చేయాలని కోరారు. ప్రస్తుత డి ఎస్ సి లో కలిపి ప్రకటించిన షెడ్యూల్ ప్రాంత ఉపాధ్యాయ పోస్టులను మినహాయిస్తూ, ఉత్తర్వులు ఇచ్చి ఆదివాసి సమాజానికి మేలు చేయాలని అన్నారు. రిజర్వేషన్ తో ఎన్నిక కాబడిన 7 గురు గిరిజన శాసనసభ్యులు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రితో మాట్లాడి చట్టం చేయడానికి చొరవ చూపాలని అన్నారు. 13వ రోజు దీక్షలో తెల్లం లక్ష్మి,కలుం వెంకటేశ్వరి,ఎం. శాంతి కుమారి, టి. భవాని, బి. నాగరత్నం, పి. నాగమణి, ఎన్. సత్యనారాయణమ్మ, వై. రామలక్ష్మి కూర్చున్నారు నిరాహార దీక్ష సందర్శించి, సంఘీభావం ప్రకటించిన వారిలో జి.కృష్ణారెడ్డి, సిహెచ్.మల్లేశ్వరి,కె. మల్లేశ్వరరావు, పి కిరణ్ కె. మంగ,సి. హెచ్. వినయ్ శంకర్,సిహెచ్.బుచ్చిరాజు, కారం .రాఘవులు, బన్నీ వెంకన్న బాబు,వెంకట్రావు, ఎన్. రాంప్రకాష్,గుజ్జు వెంకటేశ్వరరావు, ఎస్ క్రాంతి కిరణ్ దొర,నాగేంద్రబాబు, ఎం.దివ్య,కుమ్మరి వెంకటేశ్వరరావు, తెల్లం గంగరాజు, తెల్లం గౌతమ్,తెల్లం లేఖన, ఉన్నారు.



## ఆర్.టి.సి. బస్టాండ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.



**ఏలూరు** ఆర్.టి.సి. బస్టాండ్ లో మరింత పరిశుభ్రత చోటుచేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆర్ టిసి అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. మంగళవారం ఏలూరు కొత్త బస్టాండ్ ను జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏలూరు బస్టాండ్ లోని ప్లాట్ ఫారమ్ లను పరిశీలించారు. బస్టాండు పిల్లర్లపై ఉన్నటువంటి బస్సుల సమయ వేళలను తనిఖీ చేశారు.బస్టాండ్ లోని పలుస్టాల్స్ ను సందర్శించి స్టాల్స్ లో ఉన్న తినుబండారాల ప్యాకెట్లపై తయారీ, ముగింపు(ఎక్స్పైరీ) తేదీలను పరిశీలించారు.అక్కడనుండి విచారణ కేంద్రాన్ని సందర్శించారు. బస్టాండ్ లోని క్యాంటిన్ కు వెళ్లి వంటశాలలో ఆహార పదార్థాల తయారీ విధానాన్ని పరిశీలించారు. అక్కడ ఉన్న ప్రయాణికులను క్యాంటిన్ లో తినుబండారాల నాణ్యతను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా మరుగుదొడ్ల పరిశుభ్రతని పరిశీలించి, బస్టాండు శుభ్రతకి ప్రయాణికులకి మరిన్ని మెరుగైన సౌకర్యాలు అందించాలని ఆర్ టిసి అధికారులను ఆదేశించారు. ప్రయాణి కులకు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని,శ్రీ సత్య సాయి వాటర్ ప్లాంట్ ని సందర్శించారు. రిజర్వేషన్ కౌంటర్ ని తనిఖీ చేసి రిజర్వేషన్ సౌకర్యాల గురించి ఆరా తీశారు.అలాగే ప్లాట్ ఫారమ్ పై ఉన్న బస్సుల్లోకి ఎక్కి సౌకర్యాలు గురించి ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు.కండక్టర్లు వాడుతున్న టిమ్ మిషన్ల ద్వారా యూపీఐ పేమెంట్ జరుగుతున్నాయా అని అడిగి వారికి తగిన సలహాలు సూచనలు అందించారు.త్వరలో మళ్లీ బస్టాండ్ తనిఖీకి వస్తానని అప్పటికి మరిన్ని మెరుగైన సౌకర్యాలు అందించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు డిపో మేనేజర్ బి. వాణి, బస్ స్టేషన్ మేనేజర్ కె.వి కుమారి, పిఆర్ఓ నరసింహం పాల్గొన్నారు.

## మహానాడుకు కదిలిన దేశం శ్రేణులు

ప్రజాభూమి, వేలేరుపాడు



కడప జిల్లాలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి వేలేరుపాడు మండలం నుంచి తెలుగుదేశం శ్రేణులు మంగళవారం సాయంత్రం పలు వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. పార్టీ మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్ ఆదేశానుసారం నాయకులు కార్యకర్తలు మహానాడు కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లడం జరిగిందని నాయకులు తెలిపారు. అధ్యక్షుడు అశోక్ ఈ కార్యక్రమంలో పాల్గొనలేక పోవడం జరిగింది. వారానికి రెండు రోజులు వెళ్లిన వారిలో నాయకులు తెలివిత మండల అధ్యక్షుడు కోటిపల్లి ముత్యాలరావు, జాగర్లమూడి శ్రీకాంత్, ఆకుల దొరబాబు, బీరం అంజిబాబు, డాక్టర్ సలీం, చాపర్ల శ్రీను, గొంది నాగేశ్వరరావు,డాక్టర్ మిరియాల పుల్లారావు, సరియం రాజు లు, పూనేమ్ రామారావు తదితరులంతా ఉన్నారు.

## పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులు వేగవంతం: పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ వి.అభిషేక్.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం అయ్యాయని పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ వి. అభిషేక్ అన్నారు. జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎం.వి.రమణ, బుట్టాయగూడెం తహసిల్దార్ పివి.చలపతిరావులతో కలిసి మంగళవారం బుట్టాయగూడెం మండలంలో భూ సేకరణ చేపట్టారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ అభిషేక్ విలేకరులతో మాట్లాడుతూ 2022 మహా గోదావరి వరదలు అనంతరం చింతూరు ఐటీడీఏ పరిధిలో చేసిన సర్వే ద్వారా బయటపడిన 48 గ్రామాల్లోని 13700 మంది నిర్వాసితులకు పునరావాసం ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా 32 గ్రామాలకు చెందిన నిర్వాసితులు ఉన్నారని అన్నారు. ఈ నిర్వాసితులకు నివాసకాలనీతో పాటు భూమికి భూమి, ( రెండున్నర ఎకరాల సీలింగ్ తో ) ఇవ్వనున్నట్లు చెప్పారు. గిరిజనులకు గిరిజన ప్రాంతంలోనే పూర్తి మౌలిక వసతులతో ఆవాసాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆయా నిర్వాసితులకు వారి కోసం సేకరించే భూములను, కాలనీలో నిర్మించే స్థలాలను చూపించటం జరుగుతుందని అన్నారు. వీఆర్ పురం, కూనవరం, కేఆర్ పురం నిర్వాసితులకు కాలనీలు నిర్మించే స్థలాలతోపాటు, భూమికి భూమి క్రింద ఇచ్చే భూములను చూపించి, నిర్వాసితులు వాటిని పరిశీలించుకొని, అంగీకారం తెలిపితేనే భూసేకరణ జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం బుట్టాయగూడెం మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో నిర్వాసితులు పరిశీలించుకోవడానికి అవకాశం కల్పిస్తున్నట్లు, అంగీకారం తెలిపితేనే పనులు ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని అన్నారు. ఇది ఒకటి రెండు రోజుల్లో పూర్తయ్యే అంశం కాదని, సుమారు నెలరోజుల ప్రక్రియ ఉంటుందని తెలిపారు. బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి మండలాలే కాకుండా రంపచోడవరం లో కూడా భూసేకరణకు అవకాశం ఉందని నిర్వాసితులను అక్కడికి కూడా తీసుకువెళ్లి, ఆ భూములను కూడా చూపిస్తామని చెప్పారు. ఈ క్రమంలో మంగళవారం చింతూరు నుండి వచ్చే నిర్వాసితులతో మాట్లాడి అభిప్రాయాలను, అంచనాలను ప్రభుత్వానికి తెలియజేస్తామని అన్నారు. భూ సేకరణ ప్రక్రియలు విజయవంతంగా పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈయనతో పాటు జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎంవి. రమణ, బుట్టాయిగూడెం తహసిల్దార్ పివి. చలపతిరావు ఉన్నారు.

## మనిషి శారీరకంగా ఉల్లాసంగా ఉండాలి అంటే యోగా అవసరం డైరెక్టర్ పి శారద

ప్రజాభూమి, కామవరపుకోట



మనిషి శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండేలా యోగా దోహదం చేస్తుంది అని జిల్లా జిల్లా మహిళాభివృద్ధి మరియు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ పి.శారద అన్నారు. మంగళవారం మండలంలోని కళ్ళచెరువు గ్రామంలో నిర్వహించిన కిషోరి వికాసం మరియు యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగా చిన్న వయసు నుండి అలవాటు చేసుకోవడం ద్వారా చేసే పని పట్ల ఏకాగ్రత కలిగి వుంటుంది అని తెలిపారు.అలాగే తడికలపూడి పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి. చెన్నరావు మాట్లాడుతూ సైబర్ నేరల గురించి కిషోరి బాలికలకు అవగాహన కల్పించించారు.మొబైల్ ఫోన్లో వచ్చే గుర్తు తెలియని యాప్స్, ఫైల్స్ ఓపెన్ చేయకూడదని అలాగే కాల్స్ వచ్చినట్లయితే సైబర్ క్రైమ్ కి పిర్యాదు చేయుట గురించి అవగాహన కల్పించారు.అలాగే ప్రస్తుతం ఇంటర్ ఆపై చదువుతున్న వారు చదువుపై ప్రత్యేక శ్రద్ధ నుంచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రతి ఒక్క కిషోరి బాలిక భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలి అని తెలిపారు.అనంతరం యోగాంధ్ర క్విజ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారిని అభినందించడమైనది. గ్రామంలో ర్యాలీ నిర్వహింప చేశారు.ఈ కార్యక్రమంలో జంగారెడ్డి గూడెం సిడిపిఓ పి.బ్యూలా,అంగన్వాడీ సూపర్వైజర్స్ ఎన్.వీర కుమారి, బీవీఎల్.మంగాదేవి, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## గిరిజన మహిళల ఆర్థిక అభివృద్ధికి వన్ ధన్ వికాస్ :ఐటిడిఎ పిఓ కె. రాములు నాయక్

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



గిరిజన మహిళల ఆర్థిక అభివృద్ధికి వన్ ధన్ వికాస్ కేంద్రాలు ఎంతగానో తోడ్పడతాయని కోట రామచంద్రపురం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి కె. రాములు నాయక్ అన్నారు. మండలంలోని కోర్సవారిగూడెం వందన్ వికాస్ కేంద్ర సభ్యులకు కామవరంలో జరిగిన శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం పివో సందర్శించారు. ఈ సందర్భంగా పిఓ రాముల నాయక్ లబ్ధిదారులతో మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సమృద్ధి సాధించాలని, అందుకు కావలసిన చేతి వృత్తులను, ఇతర అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. గిరిజన మహిళలు తాము చేసిన ఉత్పత్తుల మార్కెటింగ్ విషయంలో కూడా పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.

## పోలవరం నియోజకవర్గం లో ఉన్న 7మండలాల ఎంపిడివోలు, ఎమ్మార్వో లతో సమీక్ష

### నిర్వహించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం లోని 7మండలలైన పోలవరం, బుట్టాయిగూడెం,జీలుగుమిల్లి, కొయ్యలగూడెం, టి.నరసాపురం, కుక్కునూరు, వేలేరుపాడు లకు చెందిన ఎంపిడివోలు, ఎమ్మార్వో లతో మంగళవారం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆయన క్యాంపు కార్యాలయం లో సమీక్ష నిర్వహించారు. మండల స్థాయి లో జరుగుతున్న అభివృద్ధి, అలాగే సమస్యలపై అధికారులతో చర్చించారు. పలు విషయాలలో అధిజారులు జాప్యం చేస్తున్నారని ఎటువంటి జాప్యం చేయకుండా ప్రజలకు అధికారులు చేరువలో ఉండాలన్నారు.సమస్యలు పరిష్కరించే విధం గా అధికారులు చర్యలు తీసుకోవాలని,ప్రజల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కారం మార్గం చూపించాలని అన్నారు.

## ఆంధ్రా వనవాసి కళ్యాణ్ ఆశ్రమం వారి ఉచిత వైద్య శిబిరం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండలకేంద్రం రేఖపల్లి గ్రామంలో ఆంధ్రా వనవాసి కళ్యాణ్ ఆశ్రమం వారి చే స్థానిక అమ్మ వారి ఆలయం వద్ద ఉచిత వైద్య శిబిరంను మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని మామిడి రాజు ప్రారంబించారు..ప్రతినెల 26వ తారీకు నుండి హెల్త్ క్యాంపులు నిర్వహింపబడతాయని ఈ క్యాంపులో ఉచిత మందులు కూడా పంపిణీ చేస్తామని డాక్టర్ బి శ్రీనివాసరావు తెలిపారు. గత కొన్ని ఏళ్ల నుండి పేద ప్రజలు ఆరోగ్యం గురించి మా సంస్థ రాష్ట్ర ప్రజలకు సేవలు అందిస్తున్నదని పక్షవాతం గుండెపోటు షుగర్ బీపీ మందులు కూడా ప్రతి నెల ఉచితంగా అందిస్తామని, ఆపరేషన్లు చేసిన వారికి మందులు కూడా ఉచితంగా ఇస్తామని, ప్రతి నెల ఈ డివిజన్ వ్యాప్తంగా మా సంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్యశిబిరాలు నిర్వహించడం జరుగుతుందని మండల కోర్డనర్ ఐ. వి. ప్రసాద్ డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. గ్రామంలో ప్రజలకు ఉచిత మందులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని తలబెట్టామని కనుక బుధవారం విఆర్.పురం రామాలయం వద్ద ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని గ్రామస్తులు వినియోగించు కోవాలని మండల కోఆర్డినేట్ ఐ. వి. ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో వనవాసి ఆయుర్వేద మండల కార్యకర్తలు బాగుల రాజారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కుమారుడు పుట్టినరోజు సందర్భంగా తండ్రి రక్తదానం

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు




సౌమ్యుడు అందరి వాడు సేవా తత్పరుడు వీరబాబు అనుష దంపతుల ఏకైక కుమారుడు పుట్టినరోజు సందర్భంగా తమ స్నేహితులతో కలిసి కాకినాడ శ్రీ యువసేన బ్లడ్ బ్యాంక్ నందు రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచాడుప్రత్తిపాడులో వయో వృద్ధుల ఆశ్రమం నందు వృద్ధులకు అల్పాహారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా రియాన్ ఆంటోనీ తండ్రి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం చేయడం సంతోషకరంగా ఉందని ఒకరి రక్తదానం వలన ముగ్గురు ప్రాణాలు కాపాడవచ్చు అని అన్ని దానాల కంటే రక్తదానం అమోఘమైనదనిరక్త లేక ఎంతో మంది బాధపడుతున్నారు యువతీ యువకులు రక్తదానం చేయడంలో ముందుకు రావాలని వీరబాబు కోరారు ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారిని పలువురి అభినందించి రియాన్ ఆంటోనికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## జనసేన క్రియాశీలక సభ్యత్వం కిట్లు పంపిణీ

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండలంలోని జీడిగుప్ప పంచాయితీలో గల జీడిగుప్ప కాలనీ గ్రామంలో జనసేన క్రియాశీలక సభ్యత్వం కిట్లు ను మండల జనసేన నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ములకాల సాయికృష్ణ ఆధ్వర్యంలో సభ్యత్వం కార్డు, ఇన్సూరెన్స్ ఐడి, పేపర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నడుస్తున్నందుకు ప్రతి జన సైనికుడు, వీర మహిళ గర్వపడాలని, ఎలాగైతే ఆలోచనతో మన జనసైనికులకు, నాయకులకు ఇన్సూరెన్స్ ద్వారా కుటుంబ భద్రత కల్పించారో అదే విధానంలో రాష్ట్రాన్ని కూడా కాపాడుతున్నారని, ప్రజా సమస్యల తీరుస్తూనే అభివృద్ధికి బాటలు వేస్తున్నారని, కొనియాడారు. సంవత్సర కాలం కాకుండానే పవన్ కళ్యాణ్ సత్తా ఏంటో రాష్ట్రంలోనే కాకుండా యావత్ భారతదేశానికి తెలిసిందని, అభివృద్ధిలో 22 వ స్థానంలో ఉన్న పంచాయతీరాజ్ శాఖను రెండవ స్థానానికి తీసుకొచ్చిన ఘనత పవన్ కళ్యాణ్ దేనని గుర్తు చేశారు. అలా ఆయన తీసుకున్న అన్ని శాఖల్లోనూ మంచి పరిపాలన అందిస్తున్నారని, గిరిజనులు పవన్ కళ్యాణ్ ని దేవుడిలా కొలుస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కనుగుల శ్రీనివాస్ రెడ్డి, మండల కార్యదర్శి బాగుల అంజనరావు, మండల సహాయ కార్యదర్శి కొత్తూరి శేషు, మండల యూత్ నాయకులు పెదపెట్ల పవన్ కళ్యాణ్, ముంజపు సాయిరాం, కనుగుల నరేష్, నూప మహేష్, నాయకులు అందెల కృష్ణారెడ్డి, కనుగుల సత్యనారాయణ రెడ్డి కల్లమిల్లి నాగరాజు, కనుగుల సుధాకర్ రెడ్డి, అందెల శ్రీరామ్ మూర్తి, కనుగుల వెంకట్ రెడ్డి, గొల్ల గోపాల్ రెడ్డి, నూపా చింటు, పండా మురళి, నూపా రామ్ చరణ్ తేజ్ తదితరుల పాల్గొన్నారు.

## అల్లూ రామలింగయ్య ప్రభుత్వం హోమియో వైద్య కళాశాల ఆవరణలో రెండవ రోజు జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమం




ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

స్థానిక డా అల్లూ రామలింగయ్య ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల ఆవరణలో మంగళవారం యోగాంధ్ర యోగ అభ్యాస కార్యక్రమం చేపట్టడం జరిగింది.జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పర్యవేక్షణ లో జిల్లా ఆయుష్ వైద్యులు డా కె రమేష్, సమన్వయ కర్త పి. కాజియా ఆధ్వర్యంలో 25 రోజుల పాటు వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో షెడ్యూల్ రూపొందించడం జరిగింది.అందులో భాగంగా మంగళవారం తూర్పు గోదావరి జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమం స్థానిక ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల ఆవరణలో ఏర్పాటు చెయ్యడం జరిగింది .ఈ కార్యక్రమంలో యోగా సాధన కార్యక్రమాన్ని హార్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధి ఓం కార్, యోగా గురువు ఏ. నాగేశ్వర రావు నేతృత్వం లో అభ్యాస ప్రక్రియ చేపట్టం జరిగిందని జిల్లా ఆయుర్వేద వైద్యులు డా కె . రమేశ్ తెలిపారు

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
### - పలువురికి భవానీ ఛారిటబుల్ ట్రస్ట్ తరపున ఆర్థిక సహాయం

ప్రజాభుమి ప్రతి నిది



రాజమహేంద్రవరం సిటీ : కష్టాలు... ఇబ్బందుల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తకు తాము... తమ కూటమి ప్రభుత్వం అండగా ఉంటామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. నగరంలోని పలువురు పేద విద్యార్థులకు, అలాగే వివిధ సమస్యలతో బాధపడుతున్న తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆయా కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. పార్టీ తరపున సహాకారం అందేలా చూస్తామన్నారు. కాగా తమ ట్రస్టు తరపున నిత్యం ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటున్నామన్నారు. పేద విద్యార్థులకు ఫీజు నిమిత్తం, అలాగే అనారోగ్యంతో బాధపడే పేదలకు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. కాగా ఆరోగ్యకర సమాజం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, విద్యకు, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సంకల్పమన్నారు. అందుకే ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవలు వర్తించని పేదలకు సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందచేస్తున్నామని చెప్పారు. సిటీ నియోజకవర్గంలో ఇంత వరకు 85 మందికి రూ. కోటి 47 లక్షల వరకు సీఎం సహాయ నిధి ద్వారా అందచేశామని చెప్పారు. తమ ప్రభుత్వం వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సంకల్పమన్నారు. అందుకే ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవలు వర్తించని పేదలకు సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందచేస్తున్నామని చెప్పారు. గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో రాజమండ్రిలో సీఎం సహాయ నిధి నుంచి ఒక్కచెక్కు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఇంకా నగరంలో సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్న వారు 82 మంది ఉన్నారని ఆ అందరికి రెండు నెలల్లోనే నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిని 15 రోజులకు ఒకసారి సందర్శించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మజ్జి రాంబాబు, రాచపల్లి ప్రసాద్, పోలాకి పరమేష్, బుడ్డిగ రవి, పిల్లి శ్యామ్, అట్టాడ రవి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య కారుల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం..కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ...

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




కాకినాడ రూరల్ వాకలపూడి హార్బర్ పేట లో ఫిషరీస్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో జరిగిన ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ కాకినాడ ఎంపీ తంగెల్లా ఉదయ్ శ్రీనివాస్ ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన ( పి ఎం ఎం ఎస్ వై )పదకం ద్వారా కేంద్ర, మరియు రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులకు ఆదాయం పెంచెందుకు మరియు జీవనోపాధి కలిపిస్తూ ఎన్నో పథకాలు అమలు చేస్తున్న సందర్బంలో భాగంగా డీప్ సీ ఫిషింగ్ డవలేప్మెంట్ లో మత్స్య కారుల జీవనోపాధి అభివృద్ధి మరియు తలసరి ఆదాయం పెంచడం కొరకు సాంప్రదాయ మత్స్య కారుడుకి స్టీల్ డీప్ సీ ఫిషింగ్ వెసల్ 2023-2024 సంవత్సరానికి సంబందించి కోటి 20 లక్షల రూపాయలు విలువ చేసే పథకానికి కరప గ్రామానికి చెందిన శిరంగిల సుధాకర్ లబ్ధిదారులుగా ఎంపిక అయ్యారు. మంగళవారం డీప్ సి షిపింగ్ ఓడను కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెల్ల ఉదయ్ శ్రీనివాస్, ఎం ఎల్ సి కర్రి పద్మశ్రీ డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబుల తో కలిసి ప్రారంభించిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఈ సందర్బంగా పంతం నానాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి కి పూర్తి సహకారం అందిస్తుంది అని తెలిపారు...ఈ కార్యక్రమం లో స్థానిక మత్స్య కార పెద్దలు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## శ్వాసపై ధ్యాసతో మనసును ఏకం చేసి సంపన్న ఆరోగ్యాన్ని వందడమే యోగ ఔనత్యం

### ఏలేశ్వరం నగర పంచాయతీలో యోగాంధ్ర కార్యక్రమం
### నగర పంచాయతీ కమిషనర్ ఎం సత్యనారాయణ



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ కార్యాలయం వద్ద శ్వాసపై ధ్యాసతో తనువు మనసును ఏకం చేసి సుసంపన్న ఆరోగ్యాన్ని బాటలు వేసే యోగా ఔన్నత్యాన్ని ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ చేరువచేసే ఉద్దేశంతో ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఇందులో భాగంగా మంగళవారం ఏలేశ్వరం నగర పంచాయతీలో చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య నగర పంచాయతీ కమిషనర్ ఎం సత్యనారాయణ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం యోగా గురువు రాజశేఖర్ మాస్టారు ఓంకారంతో ప్రారంభించారు. ఈ కార్యక్రమం కమిషనర్ ఎం సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యోగా క్రమం తప్పకుండా



చేయడం వలన సాధన చేయడం వలన హృదయ సంబంధ వ్యాధులు, రక్త పోటు వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి అన్నారు. ఉద్యోగులు యోగాలు సాధన చేస్తూ ఒత్తిడిని నియంత్రించు కోవచ్చని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమం జూన్ 20 తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తురోతు మురళి, అచ్చిరాజు, పారేపల్లి వెంకటరమణ, ఎంఈఓ వరలక్ష్మి నగర పంచాయతీ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మదుగులమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు ప్రారంభం

ప్రజా భూమి సామర్లకోట ,

సామర్లకోట మండలం హుస్సేన్ పురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మదుగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు సోమవారం రాత్రి అత్యంత వైభవంగా ప్రారంభమాయ్యాయి. జాతరమహోత్సవంలో గ్రామ పెద్దలు, ప్రజలు ఏకమై గ్రామానికి మంచి జరగాలని అమ్మవారిని మొక్కుకున్నారు. జాతర ఉత్సవాల్లో గరగ నృత్యాలు, వివిధ విచిత్ర వేశధారణలు, బాణాసంచా కాల్పుల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. మంగళవారం అమావాస్య కావడంతో గ్రామస్తులు భారీ సంఖ్యలో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవాలు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక సిఐ ఎ కృష్ణ భగవాన్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ టీడీపీ నాయకులు చల్లా బుజ్జి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మాదిరిగా గ్రామ దేవత మదుగులమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలను సోమవారం రాత్రి ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ ఉత్సవాలలో గ్రామానికి చెందిన పెద్దలు, ఆడపడుచులు అమ్మవారిని దర్శించుకుని



నైవేద్యాలు సమర్పించుకునీ అమ్మవారినీ దర్శించుకున్నారన్నారు. జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగడానికి సహకరించిన పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, సామర్లకోట సీఐ కృష్ణ భగవాన్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జాతర ముగింపు పురస్కరించుకుని జూన్ 1వ తేదీ ఆదివారం గ్రామంలో బారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఉత్సవాల్లో గ్రామ పెద్దలు, మదుగులమ్మ అమ్మవారి ఆలయ కమిటీ నాయకులు, యువత పాల్గొని సేవలనందించారు.

## ఎండియు ఆపరేటర్ల నిరసన

ప్రజా భూమి సామర్లకోట ,




రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1వ తేదీ నుండి రేషన్ వాహనాలను తొలగించనున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, సామర్లకోట మండల ఎండియు ఆపరేటర్లు సోమవారం సామర్లకోట స్టేషన్ సెంటర్ గడియారపు స్తంభం వద్ద రేషన్ వాహనాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎండియు ఆపరేటర్ల సంఘం మండల అధ్యక్షుడు దర్శిపాటి సత్యానందం మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తమ జీవనాధారాన్ని తీవ్రంగా దెబ్బతీసే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వం ఇచ్చిన రేషన్ వాహనాలు తమ కుటుంబాలను ఆదుకున్నాయని, ఇప్పుడు వాహనాలను రద్దు చేయడం వల్ల తాము మళ్లీ నిరుద్యోగులవుతున్నామని అన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొని, రేషన్ వాహనాల కొనసాగింపుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తుని పట్టణంలో ఎల్ఐసి ఆఫీస్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ జి. వెంకట సత్యప్రసాద్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, సతీష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సింహాచలం, రమణ, లోవరాజు, శ్రీనివాసరావు, సూర్య గోవిందరావు, నాగేంద్ర, స్వామి, రాజు పాల్గొన్నారు.

## మావోయిస్టు నాయకుల మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగించక పోవడం

### - ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు

ప్రజాభూమి, జగ్గంపేట.




ఆపరేషన్ కగార్ పేరుతో హత్య గావింపబడిన మావోయిస్టు పార్టీ అగ్రనేత నంబాల కేశవరావు తో సహా 27 మంది మృతదేహాలను వారి కుటుంబాలకు ఇవ్వకపోవడం దుర్మార్గమైన చర్య అని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు తీవ్రంగా ఖండించారు. ప్రజా ఉద్యమ నాయకుల మృతదేహాలను వారి కుటుంబాలకు ఇవ్వకపోవడాన్ని ఖండిస్తూ, సుప్రీంకోర్టు స్వతంత్ర న్యాయ కమిషన్ చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రం జగ్గంపేట శివారు రంగవల్లి నగర్ లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా మావోయిస్టు కేంద్ర కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవరావు తో సహా రాజ్యం చేత హత్యగావింపబడ్డ అమరులందరికీ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ 1975 జూన్ లో ఎమర్జెన్సీ విధించిన ఇందిరా గాంధీని నేటికీ విమర్శిస్తున్న బిజెపి దేశంలో ఎలాంటి అంతరంగ కల్లోలాంశాన్ని ప్రకటించకుండా యుద్ధాన్ని ప్రకటించి, కొనసాగించడం, అది శాంతి చర్చలను కోరుతున్న వారిని కాల్చి చంపుతామని ప్రకటించడం ఏరకంగా రాజ్యాంగ పాలనో ప్రజలు గమనించాలన్నారు. అందుకే ఆపరేషన్ కగారును బాసరత్తుగా నిలిపివేసి మావోయిస్టులతో చర్చలకు సిద్ధపడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కామ్రేడ్ నంబాల కేశవరావు సహా 27 మంది హత్యలను సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం బాధ్యులపై 302 సెక్షన్ కింద కేసు నమోదు చేసి, వీడియో రికార్డింగ్ ద్వారా బంధుమిత్రుల సమక్షంలో పోస్ట్ మార్టం జరపాలని, మృతదేహాలను కుటుంబ సభ్యులకు అందజేయాలని డిమాండ్ చేశారు. మృతదేహాలు ఇవ్వాలని కోర్టుకెళ్లే దుస్థితి నేడు దాపురించిందని విమర్శించారు. 2024 జనవరిలో ఆపరేషన్ కగారి మొదలైనప్పటినుండి నంబాల కేశవరావు హత్య వరకు జరిగిన సంఘటనన్నిటిపై సుప్రీంకోర్టు నియమించిన స్వతంత్ర కమిషన్ ద్వారా విచారణ జరిపించాలని కోరారు. మధ్య భారతంలో అమలవుతున్న రాజ్యం చుట్టివేత, అణిచివేత చర్యలు అన్నిటిపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలన్నారు. ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి శాంతి చర్చల కమిటీ సభ్యుల మధ్యవర్తిత్వంలో కేంద్రం వెంటనే శాంతి చర్చలకు ముందుకు రావాలని, గడచిన 16 సంవత్సరాలుగా సతీష్ గడ్ రాష్ట్రంలోని అడవి బొగ్గు ఇతర ఖనిజ సంపదలపై జరిగిన వ్యాపార ఒప్పందాలు అన్నిటిని ప్రభుత్వం బహిరంగపరచాలన్నారు. పెహల్గంలో టూరిస్టులను చంపిన టెర్రరిస్టుల కు సహకరిస్తున్నారని పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించి ఎందుకు ముగించారో అర్థం కాని పరిస్థితి అన్నారు. పరాయి దేశం తో శాంతి చర్చలు జరిపి, ప్రజల కోసం పోరాడుతున్న మావోయిస్టులతో చర్చలు జరుపకపోవడం, మారణ హోమం సృష్టించడం శోచనీయమన్నారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత నంబాల కేశవరావుని చంపేసాం మావోయిస్టు పార్టీ అంతమైపోయింది, మేము గెలిచాము అంటూ దెబ్బలు తరుచుకుంటున్న నరేంద్ర మోడీ అమిత్ షా ఎవరు గెలిచారో మృతదేహాలను కుటుంబీకులకు అప్పగించకపోవడం బట్టి చూస్తే ఎవరు గెలిచారో ఎవరు ఓడారో తెలుస్తది అన్నారు. ప్రజలు గమనించాలని దోపిడీ పాలనకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచే అంజిబాబు, పిడిఎస్యు ( వి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడితి సతీష్ ,ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) నాయకులు రెడ్డి దేవి, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు కర్నాకుల రామలింగేశ్వరరావు, దేశెట్టి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనపై సమీక్ష

## ఒక రోజు ముందుగానే ముఖ్య మంత్రిచే పింఛన్లు పంపిణీ ఏర్పాట్లు

ప్రజాభూమి అమలాపురం



ఈనెల 31వ తేదీ శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ముమ్మిడివరం కాట్రేనికోన మండలాలలో పర్యటించ నున్నారని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం ముఖ్యమంత్రి పర్య టనపై జిల్లాస్థాయి అధికా రులతో స్థానిక కలెక్టర్కార్యాలయం నందు సమావేశమై పర్యటన ఏర్పాట్లపై ముందస్తుగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31న ముఖ్యమంత్రివర్యులు చెయ్యేరు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక వద్ద మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రూ తొమ్మిది కోట్ల 88 లక్షలతో చేపట్టిన చెరువు పూడికతీత పనులు పరిశీ లించి స్థానికంగా ఉపాధి కూలీలలో పింఛన్ లబ్ధి దారులకు ఒక రోజు ముందుగానే పింఛన్ పంపిణీ చేస్తారని తెలిపారు. ప్రజా వేదిక వద్ద. ప్రభుత్వ, దాతలు, ప్రజల భాగస్వామ్యంతో రూపొందించిన ( పి4) పథక బంగారు కుటుంబం లబ్ధి దారులు, మార్గదర్శకులను ముఖ్యమంత్రి ఆప్యాయంగా మర్యాద పూర్వకంగా పలకరించి ముచ్చటిస్తూ కోనసీమ జిల్లాలో (పి4) పథకాన్ని లాంఛనంగా ప్రారంభి స్తారన్నారు. తొలుత ముఖ్యమంత్రి వర్యులు హెలిప్యాడ్ చేరుకొని స్థానిక ప్రజా ప్రతినిధులను మర్యాద పూర్వకంగా కలుసుకుం టారని తదుపరి చెరువు పూడికతీత పనులు పరిశీ లించి స్థానికంగానే పింఛన్లు లబ్ధిదారులకు ఒకరోజు ముందుగానే పంపిణీ చేస్తారన్నారు తదుపరి ప్రజావేదిక చేరుకుని పి4 పథకాన్ని ప్రారంభించి సభలో ప్రసంగిస్తారన్నారు. చివర్లో వేదిక వద్దే పార్టీ ప్రతినిధులతో సమావేశం అవుతారన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి డిఆర్ఓ రాజకుమారి డ్వామా పథక సంచా లకులు ఎస్ మధుసూదన్ ఆర్డీవోలు పి శ్రీకర్ కే మాధవి డిఎల్డివో రాజేశ్వరరావు సీఎమ్ఓ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

# స్వామీ..పూజారులకి జీతాలివ్వరా

ప్రజాభూమి అమలాపురం




బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణము లో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో వెంకన్న బాబుకి నిత్యం పూజలు జరుగుతున్నా పూజారులకి మాత్రం గత కొన్ని నెలలుగా జీతాలు లేకపోవడంతో పూజారులు ఇబ్బందులకు గురవుతున్నారు ఎవరికి చెప్పినా వారి సమస్యలు మాత్రం పట్టించుకోవడంలేదని వారు వాపోతున్నారు. ఎంతో ఆదాయం వస్తున్నా జీతాలు సక్రంగా ఇవ్వక పోవడం పస్తులతో పనిచేయ వలసి వస్తుందని వారు ఆవేదన వ్యక్తంచేసారు. సిబ్బందికి కూడా జీతాలు సక్రంగా ఇవ్వడం లేదన్నారు. భక్తులు ఇచ్చే కానుకులు వచ్చిన ఆదాయం ఏమవుతుందో తెలియనిపరిస్థితులు ఉన్నాయన్నారు. నిత్యం వచ్చే ఆదాయం ఏమవుతుందని భక్తులు ఆశ్చర్యపోతున్నారు కోనసీమ జిల్లాలో ఈ ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందింది. ప్రతి శనివారం భక్తులు అన్న ప్రసాదం స్వీకరించి వెళ్తున్నారు వచ్చినవారు తోచిన సహాయాన్ని అంజేస్తు వుంటారు. అన్నప్రసాదం దనసాయం చేస్తుంటారు. అయినా జీతాలు ఇవ్వరు. దేవస్థానం జిల్లా అధికారులు శ్రద్ధ తీసుకొని పూజారులకు జీతాలు ఇప్పించవలసిందిగా భక్తులు కోరుతున్నా రు ఎంతమంది చైర్మన్ లు మారి వారిని పట్టించు కోవడం లేదని పూజరులుసిబ్బంది ఆవేదన చెందారు. ఇప్పుడైనాఈవో శ్రద్ధ తీసుకొని సిబ్బందికి జీతాలు ఇప్పించవలసిందిగా కోరుతున్నారు కూట మి నాయకులు శ్రద్ధతీసుకుని సమస్య పరిష్కరిస్తారనే ఆశా భావాన్ని వారు వ్యక్తం చేసారు.

# మున్సిపల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మోడరన్ అధినేత.

ప్రజాభూమి,రామచంద్రపురం .



రామచంద్రపురం పట్టణం నూతన మునిసిపల్ కమీషనర్ గా భాద్యతలు స్వీకరించిన కె.వెంకట రాజా రాజేశ్వరరాజుతో మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన మునిసిపల్ కమీషనర్ గత నాలుగున్నర దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత చదువులు అందజేయడమే కాకుండా, సుమారు లక్ష మంది విద్యార్థులను మోడరన్ విద్యాసంస్థల ద్వారా డాక్టర్ జి. వి. రావు విజేతలుగా తీర్చిదిద్దిన వైనాన్ని ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు.అనంతరం మునిసిపల్ కమీషనర్ స్పందిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వ్యాప్తికి, ప్రత్యేకించి బాలికల విద్యను ప్రోత్సాహిస్తూ,తన వంతు కృషి చేస్తున్న మోడరన్ అధినేత జి.వి.రావు అభినందనీయులని ఈసందర్భంగా పేర్కొన్నారు.ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించాలని జి. వి. రావు కి మునిసిపల్ కమిషనర్ ఆత్మీయంగా ఆహ్వానం పలికారు. జి. వి. రావు స్పందిస్తూ సన్నద్ధత వ్యక్తం చేసారు.అనంతరం నూతన మునిసిపల్ కమీషనర్ ని జి. వి. రావు ఆత్మీయంగా సత్కరించి వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందజేసారు. కార్యక్రమంలో మోడరన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక మాఫియా తవ్వకాల వల్లే 8 మంది యువకులు గల్లంతయ్యారు

## సిపిఎం ఆరోపణ

ప్రజాభూమి అమలాపురం



ముమ్మిడివరం సమీపంలోని కమినిలంక గోదావరిలోఇసుక మాఫియా తవ్వకాల వల్లే యువకులు గల్లంతయ్యారని సిపిఎం నాయకులు ఆరోపించారు. గల్లంతయిన యువకుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆ పార్టీ నాయకులు డిమాండ్ చేసారు. సోమవారం జరిగిన నదీ ప్రమాదంలో ఎనిమిది మంది విద్యార్థులు యువకులు మరణించారని దీనికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని సిపిఎం పార్టీ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది .మంగళవారం ఘటనా స్థలాన్ని సిపిఎం పార్టీ బృందం సందర్శించింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెంవెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇది ముమ్మాటికి ఇసుక మాఫియా చేసిన అక్రమ ఇసుక తవ్వకాలు వల్లే జరిగిన ప్రమాదంగా భావిస్తున్నామని ఈ ప్రమాదానికి పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# మానసిక చికిత్స ఆస్పత్రులను క్షుణ్ణంగా పరిశీలించిన తూర్పుగోదావరి జిల్లా న్యాయ సేవా సహకార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్రీలక్ష్మి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశానుసారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్. శ్రీ లక్ష్మీ మంగళవారం స్థానిక దానావాయిపేట లో ఉన్న మనసా మానసిక చికిత్స ఆసుపత్రి, హరిత మానసిక చికిత్స ఆసుపత్రి, విజయ మానసిక చికిత్స ఆసుపత్రి మరియు స్నేహ మానసిక చికిత్స ఆసుపత్రిని సందర్శించారు. ఈ విభాగంలో చికిత్స పొందుతున్న వారి వివరాలు, వారికి అందుతున్న వైద్య సదుపాయాలు మరియు ఇతర వివరాలను గురించి సదరు అధికారులను అడిగి తెలుసుకున్నారు. మానసిక రుగ్మతల నుండి పూర్తిగా ఉపశమనం పొందిన వారిని తిరిగి వారి కుటుంబ సభ్యులతో కలిపేందుకు తగు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి న్యాయ సహాయం అవసరమైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా సహకారం అందిస్తామన్నారు. మానసిక చికిత్స విభాగంలో చికిత్స పొందుతున్న వారితో మరియు వారి కుటుంబ సభ్యులు తో కార్యదర్శి గారు మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. ఆసుపత్రి అందిస్తున్న సదుపాయాలు, వైద్యులు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు పాటిస్తూ తగు జాగ్రత్తలు పాటిస్తే త్వరగా కోలుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం లో మనసా మానసిక చికిత్స కేంద్రాన్ని సంబంధించిన డాక్టర్ కె. రామ రెడ్డి , స్నేహ మానసిక ఆసుపత్రి డాక్టర్ జి. సాయి కృష్ణ కుమార్ , హరిత మానసిక చికిత్స ఆసుపత్రి డాక్టర్ ఎమ్.టి.వి పట్టాభి రామారావు , విజయ ఆసుపత్రి డాక్టర్ కె. రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా మెరుగైన జీవనానికి వారసత్వ సంపద :జిల్లాకలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



నాగరికతకు భారతదేశం పెట్టింది పేరని, యోగా మన వారసత్వ సంపదని యోగా మెరుగైన జీవ నానికి మానసిక,శారీరక ప్రశాంతతకు ఉపకరి స్తుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. మంగళ వారం స్థానిక కలెక్టర్ కార్యాలయంనుండి గడియారం స్తంభం సెంటర్ వరకు11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ పురస్కరించుకుని మాస్ ర్యాలీని అధికా రులు ప్రజలు, డ్వాక్రా సంఘాల సభ్యులు, ఉపాధి కూలీలతోనిర్వహించార ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నేటి పోటీ ప్రపంచంలో యోగాను ప్రతి ఒక్కరు దినచర్యలో భాగంగా ఆచరిస్తూ సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని ఆకాంక్షిం చారు అందరి జీవితాల్లో యోగా అనేది ఒక భాగం కావాలని సూ చించారు. ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం యోగా అన్నారు., ప్రతి ఒక్కరిలో ప్రగాఢమై న మార్పు తీసుకువచ్చే కార్యక్రమమన్నారు నెల రోజుల పాటు యోగాంధ్ర - 2025 పేరిట విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు యోగాను ప్రమోట్ చేస్తున్నాయని తెలిపారు. జిల్లా జాయిం ట్ కలెక్టర్ టీ నిషాంతి మాట్లాడుతూ సమాజం లో ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించే యోగాను ప్రమోట్ చేసేం దుకు కృషి చేయాలని కోరారు. యోగ కేవలం వ్యాయామం కాదశారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఒక పురాతన అభ్యాసంగా ఉందన్నారు వేల సంవ త్సరాల చరిత్ర కలిగిన యోగా, ఆధునిక జీవనశై లిలో ఎదురయ్యే అనేక సమస్యలకు ఒక అద్భుత మైనపరిష్కారం ఆసనాలశరీరాన్ని సాగదీ యడం ద్వారా కండరాలను బలోపేతం చేసి, శరీరానికి స్థిరత్వాన్ని, సమతుల్యతను అందిస్తుందన్నారు యోగా జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుందన్నారు. సరైన జీర్ణక్రియకు సహాయ పడుతుందన్నారు. క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంద నీ, రక్తపోటును నియంత్రించి గుండె ఆరోగ్యానికి తోడ్పడు తుందన్నారు యోగా రోగ నిరోధక శక్తిని పెంచి,శరీరాన్ని వ్యాధుల నుండి రక్షిస్తుం దన్నారు. యోగ ఆరోగ్యక రమైన ఆహారపు అలవాట్లకు దారితీస్తుందన్నారు యోగా మానసికఒత్తిడిని, ఆందోళ నను తగ్గిస్తుందన్నారు. యోగా నిరంతర సాధనతో మానసిక ప్రశాంతత కలిగిస్తూ భావోద్వేగాన్ని నియంత్రించి ఏకాగ్రతను జ్ఞాపకశక్తిని పెంచుతుందని. యోగా ఆత్మజ్ఞానం వైపు పయ నించడానికి ఒక మార్గమనీ మనస్సును, శరీరాన్ని, ఆత్మను ఏకం చేస్తుందన్నారు ఆధునిక పోటీ జీవనశైలిలో, యోగాను రోజువారీ దినచర్యలో భాగం చేసు కోవాలన్నారు

# నగరం లో పలు సినిమా థియేటర్లలో ఆకస్మిక తనిఖీలు :థియేటర్ లలో అధిక ధరలు, అపరిశుభ్రత పై ఆగ్రహం

**థియేటర్ యాజమాన్యాలు నిబంధనలు కచ్చితంగా పాటించాలి**

**లోపాలు గల థియేటర్ లకు నోటీసులు జారీ చేస్తాం తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం






తూర్పు గోదావరి జిల్లాలో సినిమా హాళ్ల నిర్వహణ తీరును తెలుసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు తెలియ చేశారు. మంగళవారం సాయంత్రం స్థానిక సాయి కృష్ణ(అనుశ్రీ సినిమాస్), రంభ, ఊర్వశి, మేనక, సూర్య పాలస్, సూర్య మినీ థియేటర్ లలో ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్, డీఎస్పీ భవ్య కిషోర్, డీపీఆర్వో వై. బాలకృష్ణ, జిల్లా సహాయక అగ్ని మాపక అధికారి కె. శ్రీనివాస్, ఫుడ్ ఇన్స్పెక్టర్ వి. రుక్కయ్య, అర్బన్ తహసిల్దార్ పి హెచ్ పాపారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ కె. అన్నవరం,తదితర అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు వివరాలు తెలియ చేస్తూ.. థియేటర్ లైసెన్స్, ఫైర్ లైసెన్స్, పొగ గుర్తింపు వ్యవస్థ (స్మోక్ డిటెక్షన్), పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, సినిమా టికెట్ల, పానీయాల ధరలు, తాగునీటి సదుపాయం తదితరాలను పరిశీలించినట్లు చెప్పారు. అగ్నిమాపక యంత్రాలు , థియేటర్ లో నిర్వహణ వ్యవస్థ , బేస్మెంట్ వైశాల్యం అందుకు అనుగుణంగా ఆటోమేటిక్ స్ప్రింక్లర్ సిస్టమ్, మాన్యువల్గా పనిచేసే ఎలక్ట్రిక్ ఫైర్ అలారం సిస్టమ్ , టెర్రస్ లెవల్ వాటర్ స్టోరేజ్ ట్యాంక్ సామర్థ్యం , టెర్రస్ స్థాయిలో నీరు తోడే ఎలక్ట్రికల్ పంపు సామర్థ్యం వంటి పలు అంశాలపై తనిఖీలు చేపట్టినట్లు జాయింట్ కలెక్టర్ వివరించారు. పానీయాలు, టికెట్లు నిర్దేశిత ధరల కంటే అధిక ధరకు అమ్ముతున్నట్లు గుర్తించామని చెప్పారు. ఓ థియేటర్ కాంప్లెక్స్ లో మహిళల మరుగుదొడ్లు స్వయంగా పరిశీలించి, ఏమాత్రం వెలుతురు లేదని, కనీసం లైట్లు ఏర్పాటు చెయ్యలేదని, గుహలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోపాలు గల థియేటర్ యజమాన్యాలకు నోటీసులు జారీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆహార, పానీయాల ధరలపై నియంత్రణ ఉండాలనీ, టికెట్ల ధర పెంపు పై ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి మాత్రమే అనుమతులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. సినిమా హాళ్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. స్థానిక సాయి కృష్ణ థియేటర్ లో, అనంతరం రంభ ఊర్వశి మేనక, సూర్య పాలస్ థియేటర్ లలో తనిఖీ లు చేశామని, భవిష్యత్ లోనూ ఇదే తరహా తనిఖీ లు కొనసాగుతాయని చెప్పారు.

# పాలపర్తి శ్రీనివాసుకు మాతృ వియోగం

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



సీనియర్ పాత్రికేయులు పాలపర్తి శ్రీనివాసుకు మాతృ వియోగం కలిగింది. శ్రీనివాసు తల్లి పాలపర్తి వరాలమ్మ ( 75 ) కు ఇటీవల పక్షవాతం వచ్చింది. రాజానగరం జిఎస్ఎల్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. అయితే సోమవారం రాత్రి అస్వస్థతకు గురి కావడంతో రాజానగరం జిఎస్ఎల్ ఆసుపత్రి కి, అక్కడ్నించి రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకు వెళ్లారు. అయితే ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళ వారం తెల్లవారు జామున 3 గంటలకు కార్డియాక్ అరెస్ట్ తో మృతి చెందారని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ధ్రువీకరించారు. ఆమెకు ఇరువురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. శ్రీనివాసు ఆమెకు రెండవ సంతానం.ప్రస్తుతం వీరు ఆనాల వెంకట అప్పారావు రోడ్ వైట్ హౌస్ ప్రక్కన శ్రీరామ వీధిలో నివాసం ఉంటున్నారు.

# కొబ్బరి ఉత్పత్తుల ద్వారా జీవనోపాదుల పెంపుదలకు కృషి చేయాలి: జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం




అంబేద్కర్ కోనసీమ జిల్లాలో భౌగోళిక పరిస్థితులు పర్యావరణ హితంగా అనుకూలమైన కొబ్బరి, క్వాయర్ విలువ ఆధా రిత ఉత్పత్తుల యూనిట్ల స్థాపనకై అధికారులు ప్రత్యేక చొరవ చూపి ఆ దిశగా కొబ్బరి ఉత్పత్తుల ద్వారా జీవనోపాదుల పెంపు దలకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు ఐదు రోజులపాటు కర్ణాటక తమిళనాడు కేరళ రాష్ట్రాలలో క్వాయర్ కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమలపై అధ్యయనం చేసిన బృందం పర్యటన అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు . ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ బృంద సభ్యులు విలువ ఆధారిత వస్తు వుల తయారీ సాంకేతి కత సంస్థలను, విలువ ఆధారిత పరిశ్రమలను సందర్శించి అధ్యయనం చేయడం జరిగిందని వాటి వివరాలను క్షుణ్ణం గా వివరించడం జరిగిం దన్నారు వచ్చిన కోకోనట్ ఆయిల్ తయారీ న్యూట్రి షన్ విలువలతో మిక్సింగ్ కేంద్ర ఫుడ్ టెక్నాలజీ పరి శోధనా సంస్థ , మైసూరు, వారి ఉత్పత్తులను అధ్య యనం చేసిందన్నారు. బిజినెస్ ఇంక్యుబేషన్ కేంద్రానికి కొబ్బరి ముడి సరుకు అందించి తమకు కావలసిన ఉత్పత్తులను తయారు చేయించుకునే విధానాలపై పరిశోధన చేశారన్నారు. కొబ్బరి ఆహార విలువ ఆధారిత పరిశ్రమలు కొబ్బరి నీరా నుండి పంచదార తయారీ ఫార్ములాలు ఎం సి టి పౌడర్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ విధివి ధానాలు కొబ్బరి అభి వృద్ధి బోర్డు, క్వాయర్ బోర్డులను సందర్శించి ప్రోత్సాహక చర్యలపై బృందం అధ్యయనం చేసిందన్నారు అలాగే కుమరన్ క్వాయర్ పరిశ్రమ ఎఫెక్ట్స్ కోకో సోలార్ ఎనర్జీ లిమిటెడ్ తిరుపూర్ ఎన్ ఆర్ కే ఫుడ్స్ కేరళ లను సంద ర్శించి ఉత్పత్తుల తయారీ విధానాలపై బృందం అవగాహన పొందిందన్నారు. కోనసీమ జిల్లాలో పండిస్తున్న కొబ్బరికాయల నాణ్యత ను పరీక్షించి, అవి విలువ ఆధా రిత ఉత్పత్తుల పారిశ్రామిక ఉత్పత్తికి అనుకూలంగా ఉన్నాయో లేదా అన్నది అంచనా వేయాల్సిన అవసరం ఉందని కమిటీ సిఫార్సు చేసిందన్నారు. కోనసీమలో లభించే కొబ్బరి నాణ్యతకు తగిన ఉత్పత్తుల ను పారిశ్రామిక ఉత్పత్తికి ప్రో త్సహించాలనీ పారిశ్రామిక ఉత్పత్తికి అనువైన రకాల కోసం కొత్త తోటల పెంపకం సమయంలో కేంద్ర పరిశోధన సంస్థ యొక్క నైపుణ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని బృందం సిఫార్సు చేసిం దన్నారు క్వాయర్ బోర్డు సాంకేతిక సంస్థలు విద్యా ర్థులు ,స్వయం సహాయక సంఘాలు, భావి పెట్టుబడి దారులకు సెమినార్లు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించ డానికి సహకరించాలని బృందం సూచించిందన్నారు.

విలువ ఆధారిత ఉత్ప త్తులు బహుముఖంగా ఉంటాయి కావున కనీసం 20 ఎకరాలలో ఇంటిగ్రే టెడ్ కోకో పార్క్ ఏర్పాటు చేయాల్సి ఉం టుందని బృందంసిఫార్సు చేసిందన్నారు కామన్ ఫెసిలిటీ కేంద్రం,ఇంక్యుబేషన్ సెంటర్ ,పరీక్షా ప్రయోగ శాల సూక్ష్మ , చిన్న పరిశ్రమల కోసం ఫ్లాట్డ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ మధ్య తరహా సంస్థలకు పారిశ్రామిక ప్లాట్లు కేటాయించాలని బృంద సభ్యులు సూచించార న్నారు. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీకే పీ ప్రసాద్, ఎల్ డి ఎం కేశవ వర్మ, ఏపీ ఐసీసీ జోనల్ మేనేజర్ ఏ రమణా రెడ్డి, డి ఆర్ డి ఎ పి డి సాయినాథ్ జయ చంద్ర గాంధీ, జిల్లా ఉద్యాన అధికారి బివి రమణ తదితరులు పాల్గొన్నారు

# కాల పరిమితి లేకుండా నిరంతర ప్రక్రియ గా రైస్ కార్డు సేవలు

## తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రైస్ కార్డు లలో మార్పులు, చేర్పులను గ్రామ, వార్డు సచివాలయాలు ద్వారా చేసుకునే అవకాశంరాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ దిగువ పేర్కొన్న వాటికి సంబంధించిన సేవలు పొందవచ్చు అని కలెక్టర్ పి. ప్రశాంతి తెలియ చేశారు.రైస్ కార్డుల కు సంబంధించి కొత్త బియ్యం కార్డు పొందుటకు, బియ్యం కార్డు విభజన , సాధారణ విభజన , వితంతువు/వితంతువు విభజన , విడాకుల విభజన (పిల్లలతో) , సింగిల్ మెంబర్ స్ప్లిట్ , వివాహ విభజన) , బియ్యం కార్డులో కొత్తగా సభ్యుల చేరిక (పుట్టుక కారణంగా లేదా వివాహం కారణంగా) , బియ్యం కార్డులో సభ్యుల తొలగింపు (మరణ సందర్భాలలో మాత్రమే) , తప్పు ఆధార్ సీడింగ్ యొక్క దిద్దుబాటు (ఒక తప్పుడు వ్యక్తి ఆధార్ మ్యాప్ చేయబడితే ), బియ్యం కార్డులో చిరునామా మార్పు (రైస్ కార్డులో చిరునామా మార్పు అవసరమైతే ) , బియ్యం కార్డు సరెండర్ (కార్డు యొక్క స్వచ్ఛంద సరెండర్) వంటి సేవలు మీ సమీపంలోని గ్రామ వార్డు సచివాలయం లో పొందవచ్చు అని పేర్కొన్నారు. పై సేవలు అందించేందుకు ఎటువంటి కాల పరిమితి విధించలేదనీ, ఈ. ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ తెలియ చేశారు. ఈ అవకాశాన్ని జిల్లాలో అర్హత కలిగిన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## దొంగలు బాబోయ్ దొంగలు... బ్యాటరీలు వెతకెళ్తున్న దొంగలు
## లబోదిబో అంటున్న లారీ ఓనర్లు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలో లారీలకు ఉన్న బ్యాటరీల ను దొంగలించే దొంగలు ఎక్కువయ్యారని లారీ యజమానులు రాము యాదవ్,మోహన్, రామకృ ష్ణా రెడ్డి, రామాంజనేయరెడ్డి, బయన్న, శేఖర్, లు మంగళవారం వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి వద్ద లారీలు,టిప్పర్లు నిలబెడి తే తెల్లవారేసరికి లారీలకు ఉన్న బ్యాటరీలు మాయమవుతున్నాయని వారు వాపోయారు. గతంలో పోలీస్ స్టేషన్లో కూడా కంప్లైంట్ ఇవ్వడం జరిగిందన్నారు. రాత్రి బ్రాహ్మణపల్లి గ్రామంలో టిప్పర్లకున్న బ్యాటరీలను దొంగలు దొంగిలించడం జరిగిందన్నారు. ఈ విధంగా బ్యాటరీలు దొంగలిస్తే ఒక్కొక్క బ్యాటరీ 12 వేల రూపాయలు అవుతుంద ని ప్రతిసారి మార్చుకోవాలంటే చాలా ఇబ్బందిగా ఉందని వారు వాపోయారు. వ్యాపారాలు లేక ఇంటి దగ్గర పెట్టుకుంటే బ్యాటరీలు కూడా మాయ మైపోతున్నాయని వారంటున్నారు. పోలీసులు బ్యాటరీల దొంగలపై నిఘా ఉంచి వారిని పట్టుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు కోరారు.

## పసుపు పండుగ మహానాడు కు తరలి రండి
### - ఇంటింటికి వెళ్లిపిలుపునిచ్చిన రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని స్థానిక బేతేల్ చర్చి సమీప ఏరియాలలో రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా, తెదేపా నాయకులు కాంబ ల్లె గంగాధర్ రెడ్డి, షేక్.ఖాసీం వల్లి లు కలిసి మంగళవారం వార్డులోని ప్రజలను మహానాడు కార్యక్రమానికి తరలి రావాలని వార్డు ప్రజలను అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే జరుగుతుందన్నారు. ఇప్పటినుండి ఇంకా జరగ బోయే కార్యక్రమాలు ఈ మహానాడు నుండే ప్రారంభమవుతాయని వారికి తెలిపారు.ఈ కార్యక్ర మంలో రమీజా, శామీర్, సమద్, నజీర్,జోష్ తదితరులుపాల్గొన్నారు.

## పసుపు పండగ మహానాడుకు తరలి వెళ్లిన టిడిపి నాయకులు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామం నుండి మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో కడపలో జరిగే పసుపు పండగ మహానాడు కార్యక్రమానికి మంగళవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు కడపలో జరుగుతున్న పసుపు పండగ మహానాడు కార్యక్రమానికి లక్షలాది మంది జనాలు తరలి వస్తున్నారన్నారు. వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై మహానాడు వేదిక చర్చించనున్నారు. 23,000 మంది పార్టీ ప్రతినిధుల సభలో సంస్థాగత నిర్మా ణం, విధివిధానాలు, సిద్ధాంతాలు, భవిష్యత్తు కార్య చరణ పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు,సీనియర్ నాయకులు దిశా నిర్దేశాలు ఇవ్వను న్నారు. ఈ పండుగ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తరలివచ్చి పండుగ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఘనంగ బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ జన్మదిన వేడుకలు
### అన్నదానం నిర్వహించిన ఒంటిమిట్ట బిజెపి మండల అధ్యక్షుడు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు



ప్రజా భూమి ఒంటిమిట్ట:

బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ జన్మదిన వేడుకను మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం పక్కనగల అన్నదాన క్షేత్రంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం ఒంటిమిట్ట మండల బిజెపి మండల అధ్యక్షుడు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భాను ప్రకాష్ రాజు మాట్లాడుతూ సాయి లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల సెక్రెటరీ కత్తిజగదీష్ మరియు బిజెపి కార్యకర్తలు నరసింహులు. వెంకటరత్నం. అవినాష్ పాల్గొన్నారు.

## మొదటి రోజు మహానాడు సభకు హాజరైన తెలుగుదేశం పార్టీ నాయకులు



ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం

కడప లో మూడు రోజులపాటు జరుగుతున్న తెలుగు దేశం పార్టీ మహానాడు మొదటి రోజు కార్యక్రమానికి మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు బ్రహ్మంగారి మఠం మండలం నుండి మహానాడు సభకు హాజరైన మైదుకూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఏపీ రవీంద్ర బి మఠం మండల టిడిపి అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి , మండల నాయకులు సాంబ శివారెడ్డి, కాణాల మల్లికార్జున రెడ్డి, పూజ శివయ్య మేకల సుధాకర్ నాగయ్య , నరసింహ రెడ్డి,గంగరాజు,రమణ రెడ్డి,వీరయ్య, తెలుగు దేశం పార్టీ నాయకులు,అభిమానులు పాల్గొనడం జరిగింది అని తెలిపారు.

## నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షునిగా మోహన్ ఏకగ్రీవం



ప్రజాభూమి, పులివెందుల

స్థానిక పాత సంత మార్కెట్లోని ఆంజనేయస్వామి గుడి ఆవరణంలో మంగళవారం నిర్వహించిన నాయి బ్రాహ్మణ సంఘం సమావేశంలో నూతన కా ర్య ని ర్వ హ ణ వర్గాన్నిఎన్నుకున్నారు. నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షునిగా మోహన్,ఉపాధ్యక్షు డిగా మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మునిసిపల్ చైర్మెన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ చిన్నప్ప, రాష్ట్ర మాజీ నూర్ భాషా సంఘం అధ్యక్షులు రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి పాల్గొని నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా మోహన్, ఉపాధ్యక్షుడు గా మహేష్ ను దుష్శాల్వాలతో పూలహారాలతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్యతతో పని చేస్తే ఏదైనా సాధించవచ్చు అన్నా రు. అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు చెప్పిన మాట మీద పది ఒక్కరు నిలబడాలన్నారు. మీకు ఏ సమస్య వచ్చినా వైయస్ కుటుంబం అండగా ఉంటుంద న్నారు. కలిసికట్టుగా పనిచేసుకొని మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి నాయి బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ విగ్రహాలు కనపడకుండా పచ్చ తోరణా లు కట్టడం దారుణం

### విగ్రహాలు కనపడకుండా కట్టిన తోరణాలను అధికారులు వెంటనే తొలగించాలి
### డీఎస్పీ, మునిసిపల్ కమిషనర్ ను కలిసి వినతి పత్రం ఇచ్చిన వైసీపీ నాయకులు

ప్రజాభూమి, పులివెందుల



కడప పట్టణం లో జరుగుతున్న మహానాడు కార్యక్ర మాన్ని సాకుగా చూపుతూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు పులివెందుల ప్రాంతంలో విచ్చలవిడిగా జెండాలు, తోరణాలు కడుతూ అధికార దుర్వి ని యోగానికి పాల్పడుతున్నారు అని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ చిన్నప్ప, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, రాష్ట్ర మాజీ చైర్మన్ రసూల్, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్ కోడి రమణ లు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం డిఎస్పి, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలకు వెళ్లి వినత పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి పులివెందుల ప్రజలు ఆరాధ్య దైవంగా భావించే,మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల చుట్టూ నీచ రాజకీయాలకు తెరలేపుతూ తెలుగుదేశం పార్టీ కి సంబంధించిన పసుపు తోరణాలు జెండాలు ఏర్పాటు చేసి వైఎస్సార్ విగ్రహాలు కనిపించకుండా చేసి పులివెందుల ప్రజల, వైఎస్సార్ అభిమానుల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారు అన్నారు. ఈ దుశ్చర్యల వలన ప్రజలు, పార్టీ శ్రేణులు తీవ్ర అసహనానికి లోనవుతున్నారు అన్నారు.కావున పులివెందుల ప్రాంతంలో వైఎస్సార్ విగ్రహాల చుట్టూ ఏర్పాటు చేసిన జెండాలను, తోరణాలను వెంటనే తొలగించి ఆహ్లాద వాతావరణానికి నాంది పలకాలని డీఎస్పీ ని, మునిసిపల్ అధికారులను కోరడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలోవైసీపీ నాయకులు హరి, జహీర్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మహానాడులో ఉక్కు పరిశ్రమపై చంద్రబాబు ప్రకటన చేయాలి: పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాసరెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



కడపలో నిర్వహించిన మహానాడులో ఉక్కు పరిశ్ర మ ఏర్పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన చేయాలని పీసీసీ డెలిగేట్ వేలూరు శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. పులివెందుల పట్టణంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా కడపలో సెల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని అప్పటి యూపీఏ ప్రభుత్వం చట్టంలో పొందించారన్నారు. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ పార్టీ అప్పట్లోఅధికారంలోకి రాలేదన్నారు. విభజన సందర్భంగా అప్పటి ప్రతిపక్ష బిజెపి తాము అధికారంలోకి రాగానే ఉక్కు పరిశ్రమ ఏర్పాటుతో పాటు ఆంధ్రప్రదేశ్ కు పది సంవత్సరాలపాటు పాటు ప్రత్యేక హెూదా కల్పిస్తామని పార్లమెంటులో హామీ ఇచ్చారన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టి 11 సంవత్సరాలు పూర్తయినా అటు ఉక్కు పరిశ్రమ ఇటు ప్రత్యేక హెూదా లేదన్నారు. 2014 లో టిడిపి, 2019లో వైసిపి అధికారం చేపట్టినా విభజన అంశాలను పూర్తిగావిస్మరించారన్నారు. ఆ రెండు పార్టీలు మోదీ చేతిలో కీలుబొమ్మలుగా తయారయ్యాయని విమర్శించారు. ప్రస్తుతము కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిందన్నారు. 11 నెలలు కావస్తున్నా ఇంతవరకు ఉక్కు ప్రస్తావన లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 11 నెలలు పూర్తవుతున్న అభివృద్ధిలో శూన్యం అన్నారు. కానీ కోట్లాది రూపాయలు ఖర్చు చేసి మహానాడు నిర్వహించడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా మహానాడులో కడప ఉక్కు పరిశ్రమపై స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## తెనాలి ఇష్యూ ..పోలీసులు చేసింది తప్పా? ఒప్పా ?మానవ హక్కుల సంఘం ప్రశ్న


ప్రజాభూమి పోరుమామిళ్ళ :




తెనాలి పోలీసులు ముగ్గురు యువ కుల్ని పట్టుకుని నడిరోడ్డుపై థర్డ్ డిగ్రీ ఇచ్చారు.దాన్ని వారే వీడియో లు తీయించి అవి బయటకు వైరల్ చేయడం తప్పా?ఒప్పా?అనేది మానవహక్కుల సంఘం తీవ్రంగా పరిగణలోకి తీసుకుందని మానవ హక్కుల సంఘం కడప జిల్లా చీఫ్ గంగన్న, పబ్లిసిటీఆఫీసర్ పణిరావు శ్రీనివాసులు పేర్కొన్నారు. వారుపోరుమామిళ్ళలోని మానవహక్కుల సంఘం కార్యాలయంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడు తూ ఎవరైనా తప్పుచేసిన వారిని స్టేషన్లో దండించాలి కానీ పబ్లిక్ లో నడిరోడ్డుపైథర్డ్ డిగ్రీచేస్తేప్రజల్లోఫ్రెండ్లి పోలీసింగ్ వర్కౌట్ అవుతుందాఅని ప్రశ్నించారు. రౌడిసీటర్లు అయిన ఇలా ప్రవర్తించడం సరికాదన్నారు. చిన్నపిల్లలను అత్యాచారం చేసి చంపినవారి పైకేసులు పెట్టిగుట్టు చప్పుడు కాకుండా ఒక్క దెబ్బ కూడా కొట్టకుండా కోర్టులో ప్రవేశపెట్టిన పోలీసులు వీరి పట్ల ఎందుకుఇలాచేశారనేదిసామా జిక మాధ్యమాల్లో చక్కర్లుకొడుతుం దన్నారు.దీంతో రకరకాలుగా ప్రజలు స్పందించడం ప్రారంభించారు. వీడియోల్లోపోలీసులు కొట్టడం మాత్రమే ఉంది.కానీవాళ్లెందుకు కొట్టారు ?.ఆయువకులు ఎవరు? ఏంచేశారన్నది బయటకురాలేదు. రౌడీలను దారిలో పెట్టే మార్గంఅదేనా ? అనిప్రశ్నించా రు.అయితే వారు ఏం చేసైనా ఉండ వచ్చు కానీ ఇలా థర్డ్ డిగ్రీని రోడ్డు మీద ప్రయోగించడంఏమిటనిచాలా మంది ప్రశ్నిస్తున్నారు. వారురౌడీలు, గంజాయి బానిసలే కావొచ్చు కానీ అలా కొట్టే హక్కుపోలీసులకులేదని చెబుతున్నారు. కానీ వారు పోలీస్ కానిస్టేబుల్ ను కొట్టారు. వారికి ఆ హక్కు ఉంటుందా అన్న ప్రశ్న ఇతర వర్గాలనుంచి వస్తుంది.దానికిచట్టాలున్నాయని అంటారన్నారు.

## చెరువులో నకిలీ పట్టాలు,చెరువుకు పెన్సింగ్-పట్టించుకోని రెవెన్యూ అధికారులు

ప్రజాభూమి పోరుమామిళ్ళ :





ఖాళీ జాగా కనిపిస్తే చాలు జబ్జా రాయుళ్లు వాలిపోతు న్నారు.ప్రభు త్వ బంజరు భూములు కాకుండా చెరువులు కూడా కబ్జా చేస్తున్నారు. దీంతోచెరువులకు రక్షణ లేకుండా పోయింది.అదును చూచి చాపక్రింద నీరులా కబ్జారాయుళ్లు వాలిపోతు న్నారు..

కాశినాయన మండలంలోని అమ గంపల్లి చెరువు దాదాపు 200 ఎక రాల విస్తీర్ణంలో ఉంది.ఆయకట్టు అక్కంపేట, కొట్టాలపల్లి,అమగం పల్లి,ముడుమాల గ్రామాల్లో ని దాదాపు 700 ఎకరాల ఆయాక్ ఉంది.ఈచెరువుకు బ్రహ్మసాగర్ ఎడమ కాలువ ద్వారా సాగునీరు రావడంతో ఏటా రెండు పంటలు రైతులు సాగుచేసుకుంటున్నారు.

రైతుల ముఖంలో చిరునవ్వులు పూయిస్తున్న ఈచెరువుపై కబ్జారా యుళ్లు కన్నుపడింది.వేసవికాలం కావడంతో ఎండిపోయింది. దీంతో రోడ్డు ప్రక్కన ఖాళీగా కనబడెసరికి అక్రమార్కులకన్నుపడింది.దీంతో రెవెన్యూ అధికారులను సెట్రైట్ చేయడంతో నాభుమికి సంబంధిం చి నకిలీ పట్టాలు సృష్టించి నాది భూమి అంటూ చెరువు తూములు సైతం బిగించి చుట్టూ పెన్సింగ్ వేసి బహిరంగంగా ఆక్రమిస్తున్నారు. ఈవిషయం తెలుసుకొని గ్రామస్తు లు అడ్డం తీరగడంతో అసలు విష యం బయటకు వచ్చింది.చెరువు కట్టినప్పుడు తీసుకున్న భూముల కు నష్టపరిహారం ఇచ్చినప్పటికీ రెవెన్యూ రికార్డుల లో చేరువుగా చూపకుండా పోవడంతో దానిని ఆసరాగా తీసుకుని నకిలీ పట్టాలు పుట్టుకొచ్చాయి.ఒకవేళ ఆక్రమించి న వారు ఇక్కడివారుకాదు పోరుమామిళ్ళ, మైదుకూరు, హైదరాబాద్, దువ్వూరు, బుక్కాయపల్లి తదితర ప్రాంతంల్లోని వారు. వీరి ఏఅసైన్మెం ట్ స్థాని కులుగా ఆమోదించిపట్టాలు ఇచ్చిందో తెలియడంలేదు. పోరుమా మిళ్ళకు చెందిన షేక్ మునీర్ తండ్రి మహబూబ్ బాషా పేరున ఏకంగా 5-00ఎకరాలు డికెటి పట్టానుపుట్టిం చారు.వెంటనేచెరువుచుట్టూ,కొత్తగా నిర్మించిన రోడ్డు కు చుట్టూ నాదే అంటూ ఏకంగా పెన్సింగ్ వేశారు. డికెటి పట్టా ఒక్కొక్కరికి2-00 ఎకరా లకుమించిప్రభుత్వంఇవ్వదు.ఇక్కడమునీర్ కు 5-00ఎకరాలు భూమి ఒక వ్యక్తి పేరున పట్టా ఎలాఇస్తారు. స్థానికుడుకూడాకాదు.చెరువుచుట్టూ పెన్సింగ్ వేస్తేపశు వులు,మేక లు,గొర్రెలు,కొండపసులుకరువు పనులకు ఇక్కడ నుండే వెళ్ళాలి. మరి ఇవ్వి ఎక్కడికి వెళ్ళాలి ఎక్కడ మేయాలని స్థానికులు మండిపడ్డా రు.అదేవిధంగా చెరువు మధ్యలో రెడ్డి మాన్యం పేరుతో కొంత భూమి కొని చెరువులో సుమారు ఎకరాల భూమిని ఆక్రమించి చేపలతొట్టిగా కడుతున్నారు.ఇదంతా బహిరం గంగా జరుగుతున్న రెవెన్యూ అధి కారులు నోరుమెదపకుండా ఉన్నా రు.చర్యలు ఎందుకు తీసుకోలేదని అడిగితే వారికి ఆన్ లైన్ లో ఉంది అంటారు.చెరువులో పట్టాలు ఎలా ఇస్తారని అడిగితే మాకెమి తెలియ దు సర్వేయర్ సర్వే చేసి హద్దులు వేశారు అంటారు.ఇది చెరువు కాద ని రాసివ్వమంటే ఇవ్వరు. సర్వేయ ర్ కు ఇది చేరువని తెలిసి కూడా ఎలా సర్వే చేశారు అంటే కరెన్సీ మహిమ అనే సమాధానంవస్తుంది. వీరి లంచావతారం కారణంగా చెరు వు ను కోల్పోయి రైతుల పొలాల్లో నీళ్లు లేక బీళ్లు వాలిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు.ఇప్పటికైనా బద్వేలు ఆర్డీఓ స్పం దించి చెరువును డ్రోన్ సర్వే చేసి చెరువును కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు.లేకుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి లోకేష్ దృష్టి కి తీసుకెళ్లి లోకాయుక్త కోర్టు లో కేసువేస్తామని స్థానికులు తెలిపారు. మరి అధికారులు ఏమి చేస్తారో వేచి చూడాల్సిందే.



## కడప అభివృద్ధిపై కక్ష కట్టి మహానాడు జరపడమా!
### పులివెందుల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



కూటమి ప్రభుత్వం కడప అభివృద్ధిపై కక్ష కట్టి ఒక పైసా నిధులు విడుదల చేయలేదని కాని కడపలో టిడిపి మహానాడు జరపడం చూస్తే కడపకు అవమాన పరచడేమేనని పులివెందుల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం పులివెందులలో ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సూపర్ 6 హామీలను ఇచ్చి అధికారంలోకి కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చాడని చెప్పారు. ఇచ్చిన హామీలను ఏడాది కావస్తున్నా అమలు చేయక పోవడం శోచనీయం అన్నారు. కడప అంటే చంద్రబాబుకు పడదని అలాంటి కడప గడపలో మహానాడు నిర్వహించడం సిగ్గు లేదన్నా రు. కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణంపై కూడ దృష్టి పెట్టక పోవడంతో పాటు కేంద్ర వద్ద స్టీల్ ప్లాంట్ పై చర్చించలేదని చెప్పారు. మహానాడు లో 6 హామీలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రన్న కడపలో మహానాడు ఎందుకు నిర్వహిస్తున్నాడో ప్రజలకు ఎవరికి అర్థం కావడం లేదని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయమంటే మహానాడుకు దుబారాగా డబ్బులను ఖర్చు చేయడం జరుగుతున్నదని చెప్పారు. ప్రజలకు ఏమి చేశావని కడపలో మహానాడు నిర్వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కడపకు వచ్చిన పరిశ్రమలను తరలీస్తున్నావని చెప్పారు. మహిళాలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం కూడ ఇంత వరకు అమలు కాలేదని చెప్పారు. రైతులకు ఇచ్చే అన్నదాత సుఖీభవ, అమ్మబడి, ప్రతి మహిళకు 1500, నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు, ఎడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వలేదని చెప్పారు. వేంపల్లెలో రోడ్లు పరిస్థితి చాలా అధ్వానంగా మారింది. కూటమి నాయకులు వస్తారు పనులకు టెంకాయలు కొట్టుతారు వెళ్లి పోతారు. పనులు మాత్రం జరగవు అన్నారు. వేంపల్లె పంచాయతీ పరిధిలో కూడ పారిశుధ్యం చాలా అధ్వానంగా ఉందన్నారు. కడపకు ఏమీ చేశావని 5 లక్షలు జనాలతో మహానాడు నిర్వహిస్తున్నావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి నాయకులు భజన కొట్టడం తప్పా ఏమీ లేదన్నారు. ఓట్లు వేసిన ప్రజల కోసం పాటు పడకుండా కూటమి నాయకుల కోసం పాటు పడడం దుర్మార్గం అన్నారు. పులివెందులలో స్టేడియం పనులు పూర్తి అయిన ఇంత వరకు కూటమి నేతలు ఒక మ్యాచ్ కూడ ఆడిచలేదని దుయ్యబట్టారు. కడప పైన సవతి ప్రేమ సాలించి కన్న తల్లి ప్రేమ చూపించాల ని లేని పక్షంలో పిసిసి ఛీఫ్ షర్మిలా రెడ్డి సహకారం తో పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి ,డి సి సి అద్యక్షురాలు విజయ జ్యోతి ఆధ్వర్యంలో టిడిపి అఫిసులను ముట్టడి చేస్తామని ధ్రువకుమార్ రెడ్డి హెచ్చరించారు.

## ఎనామిల్ వర్కర్ కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం

### జనసేన నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ చేతుల మీదుగా అందజేత

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం నియోజకవర్గ కార్యాలయం నందు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మార్కాపురం ఎనామిల్ ఆపరేటర్ సప్పరపు వెంకటేశ్వర్లు మృతి పట్ల సంతాపం తెలిపిన ది మార్కాపురం ఎనామిల్ ఆపరేటర్స్ & వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మరియు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ అనంతరం ఎనామిల్ ఆపరేటర్స్ & వర్కర్స్ యూనియన్ తరుపున ప్రచారం ఇమ్మడి కాశీనాథ్ మరియు ఎనామిల్ ఆపరేటర్స్ & వర్కర్స్ సహకారంతో వారి కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అలాగే సప్పరపు వెంకటేశ్వర్లు రికి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఉన్నందున వారి కుటుంబానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మరియు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి తెలియజేసి జనసేన పార్టీ తరపున 5 లక్షల రూపాయల ప్రమాద బీమాను త్వరగా మంజూరు చేయిస్తామని తెలియజేయడం జరిగింది. అనంతరం ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించి, తగిన జాగ్రత్తలు వహించాలని కోరారు.

## కిసాన్ మోర్చా జిల్లా సమావేశం విధి విధానాల పై సమావేశం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పొంతల కృష్ణ ఆధ్వర్యంలో వచ్చేనెల 02..6..25 తేదీన కిసాన్ మోర్చా జిల్లా సమావేశం జరుగుటకు ఈరోజు వివేకానంద విద్యాపీఠము నందు సమావేశం జరుపుటకు మార్కాపురం టౌన్ బీజేపీ నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బొంతల కృష్ణ మాట్లాడుతూ జిల్లా నాయకులు అందరూ ఈ సమావేశానికి రానున్న సందర్భంగా వచ్చిన అతిథులకు అన్ని ఏర్పాట్లు చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు శాసనాల సరోజిని జిల్లా సెక్రెటరీ జిల్లా సెక్రెటరీ చెన్నయ్య పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు జనరల్ సెక్రెటరీ సతీష్ శివ ప్రసాద్ మరియు నలుగురు బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది

## ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ ను సన్మానించిన బీజేపీ నేత దొంతు సుమన్

ప్రజాభూమి, వేంపల్లె



మహానాడు సందర్భంగా కడప కు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ దుండి రాకేష్ ను బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్ ఘనంగా సన్మానిచారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్య వైశ్యులను విస్మరించిందని అన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కార్పొరేషన్ చేసి మాట నిలబెట్టుకున్నదని అన్నారు. సమాజ సేవ కు మారు పేరు ఆర్య వైశ్యులని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు లక్ష్మణ రావు పాల్గొన్నారు.

## చంద్రగిరి మండలంలోని రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన డీఎస్ఓ శేషచల రాజు..!

ప్రజాభూమి, చంద్రగిరి:



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ రేషన్ దుకాణాలను తనిఖీ చేపట్టిన జిల్లా స్థాయి అధికారులు. ఇందులో భాగంగా మంగళవారం చంద్రగిరి మండలంలోని రేషన్ దుకాణాలను పౌరసరపాల శాఖ డీఎస్ఓ శేషాచల రాజు, సి.ఎస్.డి. టిగంగయ్య ,మండలంలోని రేషన్ దుకాణాలలో హెచ్చుతగ్గులను, ప్రజా పంపిణీ వ్యవస్థ పరికరాలనుపరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, రేషన్ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చక్రవర్తి రెడ్డి, లోకేశ్వరి, శ్రీనావతి,గిరి,తదితరడీలర్లు పాల్గొన్నారు.

## పట్టు చీరల అలంకరణలో శ్రీ మిట్ట గంగమ్మతల్లి..!

ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరిలో శ్రీమిట్ట గంగమ్మఆలయములో మంగళవారం ఉదయం, అమ్మవారికి పంచామృతాభిషేకంతో అభిషేకం గావించి, పట్టువస్త్రములు కట్టి, బంగారు ఆభరణములు,సువాసనలు గొలిపే పుష్పాలతో శింగారించి, పట్టు వస్త్రముల అలంకరణనిర్వహించి,ధూప, దీప, నైవేద్య , కర్పూర హారతులు ఇచ్చి భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు.భక్తులు అధిక సంఖ్యలోపాల్గొని,పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం గురుస్వామి ఆధ్వర్యంలో భజనకార్యక్రమం నిర్వహించారు.ఆలయాన్నికి వచ్చిన భక్తులకు ఆలయచైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,ఆలయ అర్చకులు సుబ్బు స్వామి,సుబ్రమణ్యం స్వామితీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.

## ఈతకు వెళ్ళి యువకుడు మృతి

ప్రజా భూమి తొండూరు



బంధువులతో కలిసి ఈత కోసం వెళ్లి బావిలో మునిగి ఇంటర్ విద్యార్థి మృతి చెందిన సంఘటన తొండూరు మండలం ఊడవగండ్ల గ్రామంలో మంగళవారం జరిగింది. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం తొండూరు మండల ఊడవగండ్ల గ్రామానికి చెందిన దాసరి దేవా సాయి యల్లారెడ్డి (17) బంధువులతో కలిసి గ్రామంలోని బావికి ఈతకు వెళ్ళినారు. అందరు సరదాగా ఈతలాడుతున్న క్రమంలో దేవసాయి ప్రమాదవశాస్తు బావిలోని మెటీకాల కింద ఉండిపోవడంతో శ్వాస ఆడక మృతి చెందాడు. గంట సేపు ఆలస్యం కావడంతో మృతదేహాన్ని వెలికి తీసేందుకు అగ్నిమపాక సిబ్బంది వచ్చి చాలా సేపు శ్రమించి మృతదేహాన్ని వెలికితీశారు. బెంగళూరు లో ఉన్న తల్లిదండ్రులు సమాచారం తెలుసుకున్న రోదిస్తూ స్వాగ్రామానికి వస్తున్నారు.

## లియోగాతో శ్వాస,యోగాతో శక్తి,యోగాతో ప్రశాంతత కలుగుతుంది

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్.

ప్రజాభుమి ప్రతినిధి,చిత్తూరు



యోగాతో శ్వాస యోగాతో శక్తి,యోగా ప్రశాంతత కలుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా మంగళవారం ఉదయం శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామివారి ఆలయం వద్ద పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పర్యాటక శాఖ ఆర్ డి. రమణ ప్రసాద్ డివిఎం శ్రీనివాసరావు, జిల్లా పర్యటక శాఖ అధికారిణి గౌరీ, ఈ ఓ. పెంచాల కిషోర్ తో కలసి ఫ్రీ యోగాంధ్ర కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్వాస, ప్రశాంతత శక్తి ప్రతి ఒక్కరికి అవసరమని, యోగ చేస్తే శ్వాస, శక్తి,ప్రశాంతత పెరుగుతుందని, ప్రతి ఒక్కరు రోజు యోగ చేయాలన్నారు.ప్రతి ఒక్కరు ఏదో ఒక సమయం లో ఒత్తిడికి గురైవుతరని, ఒత్తిడి నుండి వియుక్తి పొందా లంటే యోగ ఎంతోగాను ఉపయోగపడుతుందని తెలిపారు.మీ తోపాటుగా మీ కుటుంబ సభ్యులు, గ్రామం లోని ప్రజలకు యోగ పై పూర్తి అవగాహన కలిగించి అందరూ ప్రతి రోజు యోగ చేసుకుని విధంగా ప్రణా ళికలు చేసుకోవాలన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆద ేశాల మేరకు జిల్లా లో నెల రోజులు పాటు జిల్లా కేంద్రం తో పాటు కాణిపాకం, పులిగుండు,బోయకొండ, కాంగుంది ప్రాంతాల్లో యోగ కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. అందుకు ముందు జ్యోతి ప్రజ్వలన చేసి యోగాసనాలకు సంబంధించిన బొచ్చర్ ను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.అనంతరం యోగ గురువు చెప్పిన విదంగా అందరూ యోగ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ పి డి.శ్రీదేవి, ఈ ఓ. ఆర్ డి ఓ.భవాని,డి యం %డ% హెచ్ ఓ.డాక్టర్ సుధారాణి,దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమీషనర్ చిట్టెమ్మ,డి ఎస్ ఏ.బాలాజీ,బి.సి.సంక్షేమ శాఖ అధికారి రబ్బానీ బాషా, తవణం పల్లి మండల తహశీల్దార్ సుధాకర్, గ్రామ సర్పంచ్ శాంత సాగర్ రెడ్డి, యోగ గురువు శ్రీనివాసులు నాయుడు. కాణిపాకం ఆలయ మరియు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కొరకు వసతి గృహన్ని మంజూరు చేయండి

### - మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న టిడిపి నేతలు

ప్రజాభూమి, వేంపల్లె



పులివెందుల నియోజకవర్గంలోని 5 మండలాలకు కూడలిగా ఉన్న వేంపల్లెలో విద్యార్థుల కొరకు కమ్యూనిటీ వసతి గృహన్ని మంజూరు చేయాలని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి కోరారు. మంగళవారం వేంపల్లెలోని రోడ్డు భవనాల శాఖ అతిథి గృహంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాలా వీరాంజనేయ స్వామిని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నేతలు వసతి గృహం మంజూరు కొరకు వినతి పత్రాన్ని సమర్పించారు. మండలంలోని వేంపల్లె గ్రామంలో పెండ్లిమర్రి, వేముల, చక్రాయపేట, వీరపునాయునిపల్లె మండలాల్లో పని చేస్తున్న ఉద్యోగులతో పాటు అయా మండలాల రైతులు, ప్రజలు నివాసం ఉంటున్నారని చెప్పారు. వేంపల్లెలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలలతో పాటు ప్రయివేటు జూనియర్ కళాశాలలు ఉన్నట్లు చెప్పారు. దీంతో ఆయా మండలాల నుండి వేంపల్లె గ్రామంలో ఉన్న కళాశాలలో విద్యార్థులకు విద్యాను అభ్యసించేందుకు దూర ప్రాంతాల నుండి ప్రతి రోజూ విద్యార్థులు విద్యను నేర్చుకొనేందుకు వస్తున్నారని మంత్రి దృష్టికి తెచ్చారు. కాబట్టి ఆయా డిగ్రీ, జూనియర్ కళాశాలలో చదివే బాలికలకు, బాలురులకు ప్రత్యక వసతి గృహలను ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. కమ్యూనిటీ వసతి గృహలు ఉండడం వలన విద్యార్థులు అ వసతి గృహాల్లో ఉండి కళాశాలలకు వెళ్లేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. విద్యార్థులకు వసతి గృహలు వేంపల్లెలో లేక పోవడం వలన చాలా మంది విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపి వేస్తున్నట్లు చెప్పారు. ఆయా ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు బాలుర, బాలికలకు ప్రత్యేక వసతి గృహాలను మంజూరు చేయాలని కోరారు. ఈ వినత పత్రం అందజేసిన వారిలో టిడిపి నేతలు పాల్గొన్నారు.

## గండి అంజన్నను దర్శించుకున్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రజాభూమి, చక్రాయపేట



రాయలసీమ లోనే ప్రసిద్ధి చెందిన కడపజిల్లా చక్రాయపేట మండలం గండిక్షేత్రం లోని శ్రీ వీరాంజనేయ స్వామి వారిని మంగళవారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి, రఘుస్వామి, సాయి స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం గండిక్షేత్రం ఆలయ చరిత్ర గురించి రాజాస్వామి, ఆయనకు వివరించారు. అనంతరం కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి ని వేంపల్లె లోని ఆయన స్వగృహం లో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ని శాలువ, పూలదండలతో జయరామి రెడ్డి సన్మానించారు. అనంతరం జిల్లాలో జరుగుతున్న మహానాడు కార్యక్రమం పై ఇరువురు నాయకులు చర్చించుకున్నారు. కడపజిల్లా అభివృద్ధి కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నట్లు జయరామి రెడ్డి తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు చంద్రబాబు నాయకత్వం కీలకమని ఇరువురు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో కడప, కర్నూలు కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, యుగంధర్, కేసిరెడ్డి, రమేష్, వెంకటేష్, కడప జిల్లా టీడీపీ కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి, పులివెందుల సర్పంచ్ సంఘం తాలూకా అధ్యక్షులు బొగ్గుల భాస్కర్ రెడ్డి, శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ సింగారెడ్డి జయచంద్రారెడ్డి, సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి, ఆదిత్యా రెడ్డి, నంభూరి సుదర్శన్, వెంకటేష్, కమటం హరికుమార్ రెడ్డి, సింగారెడ్డి చిన్న ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జరిమానా విధింపు..

ప్రజాభూమి, మార్కాపురం



మార్కాపురం పట్టణ పరిధిలో మార్కాపూర్ టౌన్ ఎస్ఐ సైదుబాబు ఇటీవల మద్యం తాగి వాహనం నడుపుతున్న ముగ్గురిని పట్టుకొని మార్కాపురం అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు నందు ఈరోజు హాజరు పరచగా మార్కాపురం అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేటు ఎం బాలాజీ ఒక్కొక్కరికి 10000/- రూ చొప్పున ముగ్గురికి 30000/- వేల రూపాయలు ఫైన్ గా విధించినారు మరియు ఓవర్ లోడ్ ప్రయాణికులు ఉన్న ఆటోను సీజ్ చేసి కోర్టు నందు హాజరు పరచగా సదరు ఆటో డ్రైవర్ కు 2500/ రూ జరిమానాగా విధించారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి వాహనాలను నడిపిన యెడల మరియు మద్యం సేవించి వాహనాలు నడిపిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని మార్కాపురం పట్టణ ఎస్ఐ సైదు బాబు తెలిపినారు.

## మానసిక శారీరక దృఢత్వానికి యోగా చేయాలి

### ఎంపీడీవో ముకుంద రెడ్డి

ప్రజా భూమి ముద్దనూరు




మానసిక శారీరక దృఢత్వానికి ప్రతిరోజు యోగ చేయాలని ఎంపీడీవో ముకుందా రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మే 21 నుండి జూన్ 21 వరకు ప్రభుత్వ అధికారుల నుండి రాష్ట్ర ప్రజల వరకు ప్రతి ఒక్కరు యోగా కార్యక్రమాలు చేయాలని ఆదేశాలు ఉన్నాయి. ఇందులో భాగంగా మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ముకుంద రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలో అధికార సిబ్బంది యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. యోగా కార్యక్రమాన్ని ట్రైనర్లు శ్రీమతి జ్యోతి,శ్రీ రామ్ కుమార్ గార్ల పర్యవేక్షణలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు, ఏవో పరిపూర్ణ అరుంధతి, ఆయుష్ డాక్టర్ సూర్యకుమారి, ఏపీఓ గంగయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఎస్ హెచ్ జి గ్రూప్ మెంబర్లు, ఎన్,ఆర్,ఈ,జీ,ఎస్ సిబ్బంది, ఎం ఎల్ హెచ్ పి, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## మహానాడును విజయవంతం చేద్దాం..!

### తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పులివర్తి నాని పిలుపు..!

ప్రజా భూమి, చంద్రగిరి:

తెలుగుదేశం పార్టీ అధినేత,పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా కడపలో నిర్వహించే"మహానాడు" తెలుగు వాళ్లకు ఒక పండగ లాంటిది అని చంద్రగిరిశాసనసభ్యులు పులివర్తి నాని ఒక ప్రకటనలో తెలిపారు.ఈసందర్భంగాపులివర్తి నాని మాట్లాడుతూ కడపలో ఈనెల 27,28,29వ తేదీలలో జరగనున్న "మహానాడు" కార్యక్రమానికి చంద్రగిరి నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు,కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు తరలివచ్చి "మహానాడు"ను విజయవంతం చేయాలని అన్నారు.రాష్ట్రంలో దివంగత నేత నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి పేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే తెలుగుదేశం పార్టీని స్థాపించారని అన్నారు.ఆయన ఆశయాలను కొనసాగించడానికి నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే నా కుటుంబ సభ్యులు అంటూ ముందడుగు వేస్తున్నారన్నారు. ఇవన్నీ ప్రజలు గుర్తించి సీఎం చంద్రబాబు నాయుడు తలపెట్టే ఈ "మహానాడు" మహాయజ్ఞంకి తెలుగుదేశం పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు,తరలివచ్చి మహానాడు ను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పులివర్తి నాని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.




Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677